



# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 112 - సోమవారం - 8 డిసెంబర్ 2025 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 11 - వెల రూ. 7/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


# ఇక మారరా?!

- 37 మంది ఎమ్మెల్యేలపై చంద్రబాబు గుస్సా
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో నలుగురు ఎమ్మెల్యేలు !
- ఇంటెలిజెన్స్, సమగ్ర సర్వేలో వెలుగు చూసిన వైనం
- ఆర్ఎస్ఎస్ వలె నిబద్ధతతో పనిచేయాలని ఉద్బోధ
- నూతన జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయకపోవడంతో అసహనం
- వడ్డెర,రజక, విశ్వబ్రాహ్మణ, బోయ కులాలలో లీడర్‌షిప్‌లకు అవకాశం
- స్తబ్ధుగా ఉన్న నేతలను యాక్టీవ్ చేయాలి



**అమరావతి, (మనసులో మాట, పొలిటికల్ బ్యూరో) :** రానున్న ఏడాది కాలంలో రాష్ట్ర రాజకీయాలు మలుపు తిరగబోతున్న నేపథ్యంలో ఎమ్మెల్యేల పనితీరుపై మరోసారి అద్యయనం చేశారు టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. సుమారు 37 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని, సదరు ఎమ్మెల్యేల వైఖరిపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. గత మూడు మాసాల క్రితం పార్టీ, పాలనలో చోటు చేసుకున్న అలసత్వంను గుర్తించారు. సుమారు 72 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని నిర్మోహమాటంగా వెల్లడించారు. మూడు మాసాల సమయం ఇస్తున్నాను..అప్పట్లోగా పనితీరు మెరుగపరుకోవాలని సూచించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో శనివారం కేంద్రపార్టీ కార్యాలయంలో దగ్గర ఉన్న నేతలతో సమావేశమైన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు ప్రజలలో.. పాలన పట్ల సంతృప్తి

మిగతా 2



## అభినవ కృష్ణదేవరాయ పవన్ కళ్యాణ్

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు 'అభినవ కృష్ణ దేవరాయ' బిరుదు ప్రదానం చేసిన ఉడిపి పీఠాధిపతి
- ఉడిపి పుట్టిగే మఠంలో పవన్ కు పీఠాధిపతి సుగుణేంద్ర స్వామీజీ చేతుల మీదుగా సత్కారం
- భగవద్గీత ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శి
- ధర్మ స్థాపనకే తన రాజకీయ ప్రస్థానమని పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ

**అమరావతి/ఉడిపి : (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉడిపిలో ఆయనకు 'అభినవ కృష్ణ దేవరాయ' అనే బిరుదును ప్రదానం చేశారు. కర్ణాటకలోని ఉడిపి పర్యాయ పుట్టిగే శ్రీకృష్ణ మఠం ఆధ్వర్యంలో నిర్వహించిన బృహత్ గీతోత్సవ కార్యక్రమంలో మఠాధిపతి శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఈ

మిగతా 2

## ఎర్రదొడ్డి గంగమ్మ దేవాలయం ఈవో చోరికి పాల్పడిన ఘటనపై సీఎం సీరియస్

- సీఎం ఆదేశాలతో ఆలయ ఈవో మురళీ కృష్ణ సస్పెన్షన్, కేసు నమోదు, అరెస్ట్
- దేవాలయాల్లో తప్పుడు విధానాలకు పాల్పడితే కఠిన చర్యలని స్పష్టం చేసిన సీఎం

**అమరావతి (మనసులో మాట) :** సత్యసాయి జిల్లా కదిరి రూరల్ పరిధిలో గంగమ్మ గుడి లో ఆలయ ఈవోనే చోరీ చేసిన ఘటన పై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈవో మురళీకృష్ణ ను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ ఆదేశాలు ఇచ్చింది. గుడిలో 5 కిలోల వెండి ఆభరాణలు, చీరలు సహా ఇతర విలువైన వస్తువులను అదే దేవాలయం ఈవో మురళీ కృష్ణ చోరి చేటస్తూ రెడ్ హ్యాండెడ్ గా దొరికి పోయాడు. ఆలయ ఈవోనే చోరికి పాల్పడిన ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనకు పాల్పడిన ఈవో మురళీ

మిగతా 2

## ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం




- స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారింది
- 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- వై నాట్ 175 అంటే.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు
- విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఏపీ ఎన్ఆర్టీ అండగా ఉంటుంది
- స్త్రీలను అవమానించిన వారిని వదిలిపెట్టం
- డల్లాస్ తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్

**డల్లాస్ (మనసులో మాట) డిసెంబర్ 07 :** ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం, మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమెరికా డల్లాస్ లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్ లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా శ్రీ హరిహరపీఠం వేదపండితులు మంత్రి లోకేష్ కు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రవాసాంధ్రులను ఉద్దేశించి మంత్రి నారా లోకేష్ ప్రసంగిస్తూ.... అమెరికాలో ఉన్నానా, ఆంధ్రప్రదేశ్ లో ఉన్నానా అనే అనుమానం వచ్చింది. మీ ఉత్సావం, జోష్ చూస్తుంటే.. నా యువగళం పాదయాత్ర రోజులు గుర్తుకువస్తున్నాయి. ఆనాటి పాలకులు నన్ను అడుగడుగునా అడ్డుకున్నారు. నడనివ్వలేదు, మైక్ లాక్కున్నారు, స్టూల్ లాక్కున్నారు. అయినా మన వాళ్లు తొడగొట్టి, తగ్గేదేలేదు అని ఆనాడు ఎలాగైతే చెప్పారో, అదే విధంగా ఈ రోజు నాకు అంత ఘనస్వాగతం పలికారు. ఇక్కడ చాలామంది నాకు ప్రతిపక్షం రోజుల నుంచి పరిచయం ఉన్నవారు ఉన్నారు. వారిని చూసినప్పుడు ఆ రోజులు గుర్తుకువస్తున్నాయి. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని కాపాడే బాధ్యత మీ లోకేష్ తీసుకుంటాడు. చంద్రబాబు గారిని 53 రోజులు పాటు అక్రమంగా బంధించినప్పుడు అమెరికాలోని ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. డల్లాస్ లో ఏకంగా మూడు కార్యక్రమాలు

మిగతా 2



## హైదరాబాద్‌లో ఆ వీధులకు ట్రంప్, గూగుల్ పేర్లు

- విప్రో, మైక్రోసాఫ్ట్ పేర్లపైనా పరిశీలన
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ప్రభుత్వ ప్రకటన
- రాష్ట్రాన్ని ఆవిష్కరణల కేంద్రంగా నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్ ( మనసులో మాట) :** తెలంగాణను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చే వ్యూహంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రతిపాదనలు చేసింది. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి వెళ్లే రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని ఆదివారం

మిగతా 2



## రూ.5 వేలకే ఈ-సైకిల్

### రాష్ట్రంలో కొత్త మొబిలిటీ విప్లవానికి కుప్పం నుండి ఏపీ ప్రభుత్వం శ్రీకారం

**అమరావతి (మనసులో మాట) డిసెంబర్ 07 :** పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. "స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర" పథకాల పరిధిలో రూ.23,999 విలువైన ఈ-సైకిళ్లను కేవలం రూ.5 వేలకే ప్రజలకు అందించేందుకు సిద్ధమైంది. మిగిలిన మొత్తాన్ని బ్యాంక్ లోన్ ద్వారా చెల్లించే విధంగా ప్రత్యేక

మిగతా 2

## స్కూల్ పై దాడి..

### 43 మంది చిన్నారులు మృతి



**సూడన్ (మనసులో మాట) డిసెంబర్ 07 :** సుడాన్లో ఆర్మీ, రెబల్స్(పారా మిలిటరీ) మధ్య ఆధిపత్య పోరులో వేలాది మంది అమాయకులు చనిపోతున్నారు. తాజాగా ఆర్మీ కంట్రోల్లో ఉన్న కలోగిపై రెబల్స్ చేసిన డ్రోన్ దాడిలో 79 మంది మరణించారు. వీరిలో 43 మంది చిన్న పిల్లలు ఉన్నారు. మరో 38 మంది గాయపడ్డారు. రెబల్స్ తొలుత కిండర్గార్టెన్ (స్కూల్), ఆస్పత్రిపై దాడి చేశారు. పిల్లలను రక్షించేందుకు బలగాలు ప్రయత్నిస్తుం డగా మళ్లీ అటాక్ చేసినట్లు అధికారులు తెలిపారు.

## గుంటూరులో 'డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో'

- దేశాన్ని ప్రేమించే వారు డ్రగ్స్ ను వినియోగించరు
- మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడమే 'సంకల్పం'
- ఈగల్ ఐజీ ఆకే రవి కృష్ణ
- సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు




**గుంటూరు, డిసెంబర్ 07(మనసులో మాట) :** జీవితం చాలా అమూల్యమైనది..డ్రగ్స్ జీవితాన్ని పూర్తిగా నాశనం చేస్తాయని ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ అన్నారు. ఆదివారం అడవి తక్కెలపాడు లోని టిడ్కో గృహ సముదాయం సమీపంలో "ఫిట్ ఇండియా" కార్యక్రమ స్ఫూర్తితో మాదక ద్రవ్య సమాజ నిర్మాణమే "సంకల్పం' గా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి "డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో" అనే సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ తోపాటు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, అరికట్టడానికి అమల్లో ఉన్న కఠిన చట్టాలను తెలియజేస్తూ

మిగతా 2

హైదరాబాద్‌లో ఆ వీధులకు

# ట్రంప్, గూగుల్ పేర్లు

మొదటి పేజీ తరువాయి... నిర్ణయించింది. ఈ రహదారిని ఇకపై 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా పిలవనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రతిపాదన గురించి కేంద్ర విదేశాంగ శాఖకు, అమెరికా రాయబార కార్యాలయానికి త్వరలోనే లేఖ రాయనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ నిర్ణయంతో పాటు మరికొన్ని కీలక రహదారులకు కూడా ప్రముఖుల, సంస్థల పేర్లను ఖరారు చేశారు. రావిర్యాల వద్ద నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డును, ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డును కలిపే గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు పద్మభూషణ్ రతన్ టాటా పేరు పెట్టనున్నారు. ఇప్పటికే రవిర్యాల వద్ద ఉన్న ఇంటర్‌ఛేంజ్‌కు 'టాటా ఇంటర్‌ఛేంజ్' అని పేరు ఉన్న విషయం తెలిసిందే.
అదేవిధంగా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో గూగుల్ నిర్మిస్తున్న భారీ క్యాంపస్ సమీపంలోని రహదారికి 'గూగుల్ స్ట్రీట్' అని నామకరణం చేయనున్నారు. గత నెలలో ఢిల్లీలో జరిగిన యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని ముఖ్యమైన రోడ్లకు ప్రపంచస్థాయి కార్పొరేషన్ల పేర్లు పెడతామని ప్రకటించారు. దానికి అనుగుణంగానే ఈ నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తులో 'మైక్రోసాఫ్ట్ రోడ్', 'విప్రో జంక్షన్' వంటి పేర్లను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.
సోమవారం నుంచి హైదరాబాద్ సమీపంలో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు ముందు ఈ ప్రకటనలు వెలువడటం ప్రాధాన్యం సంతరించుకుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 44 దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది.

# ఇక మారరా?!

మొదటి పేజీ తరువాయి... వ్యక్తపరిచారు. సూపర్ సిక్స్ హామీలు నెరవేరుతున్న తరుణంలో పార్టీకీ ప్రజలలో మైలేజి వస్తుందన్నారు. అయితే కొందరు ఎమ్మెల్యేల పరితీరు బాగాలేదని అసహనం వ్యక్తం చేసిన సిఎం, వారి పని తీరు మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో మూటా ముల్లె సర్దుకోవాల్సిందేనినిస్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాజధాని జిల్లాల్కెన గుంటూరు, పల్నాడు జిల్లాలలో జిల్లాకు ఇద్దరు చొప్పున నలుగురి పనితీరు బాగాలేదని నివేదికలలో వెల్లడ్కెనట్లు తెలుస్తోంది. వారిని ఒక సారి ఎమ్మెల్యేలుగానే పరిగణించాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పినట్లు సమాచారం. దీనికి తోడు కొందరు సీనియర్ ఎమ్మెల్యేలు సైతం పార్టీపై దృష్టి పెట్టడం లేదని పనిలో పనిగా సిఎం చంద్రబాబు అన్నట్లు వినికిడి. పార్టీ సూచించిన విధంగా భవిష్యత్తులో ఎవరెనా నిర్లక్ష్యం వహిస్తే ఎమ్మెల్యేగా ఉన్నప్పటికి ఆ నియోజవకర్గంలో మరో ఇన్‌ఛార్జి వచ్చే అవకాశం లేకపోలేదని ముఖ్యమంత్రి సూత్రప్రాయంగా తెలిపినట్లు తెలుస్తోంది. మొత్తం మీద మారనున్న రాజకీయ సమీకరణాల నేపధ్యంలో అధినేత అన్న ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే చినబాబు పట్టాభిషేకం పై వస్తున్న ఊహాగానాల విషయంపై చంద్రబాబు పెదవి విప్పలేదు. ఎవరి పని వారు చేసుకుంటూ పోతే పార్టీ బలోపేతం కావడమేకాకుండా, జరగాల్సిన నిర్ణయాలు వాటికవే జరుగుతాయన్న కోణంలో చంద్రబాబు ఉన్నట్లు తెలుస్తోంది. ఎక్కడా కూటమికి ఇబ్బంది కలగకుండా అందరూ ఏకతాటిపై ఉండాలన్న సూచన చేసినట్లు సమాచారం. ఎదగాల్సిన నాయకులు ఎలా ఉండాలో ఆర్ఎస్ఎస్‌ను చూసి నేర్చుకోవాలని సూచించారు. అక్కడ పదవులు ఉన్నా లేకున్నా వారు ఎంత నిబద్ధతతో ఉంటున్నారో ..అదే విధంగా భవిష్యత్తు నాయకత్వం కూడా అదే విధంగా ఉండాలన్న ఉద్బోధ చేశారు. మొత్తం మీద పనిచేయని నాయకులకు పార్టీలో స్థానం లేదని చెప్పకనే చెప్పారు.

**జిల్లా కమిటీలు ఏర్పాటు చేయకపోవడంపై అసహనం**

రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని అన్నారు. నూతన జిల్లా కమిటీలను త్వరితగతిన ఏర్పాటుచేయాలని నియమించిన పరిశీలకులపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అన్నీ జిల్లాలో కమిటీలను పూర్తి చేయంకుండా ఆలస్యం ఎందుకు అవుతందని ప్రశ్నించారు. వారం పదిరోజుల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు.

**రజక, విశ్వబ్రాహ్మణ, బోయ, వడ్డెర లకు లీడర్‌షిప్‌లు ఇవ్వండి**

ఆర్థిక, సామాజిక ,రాజకీయ రంగంలో అత్యంత వెనుకబడిన రజక, విశ్వబ్రాహ్మణ, బోయ, వడ్డెర సామాజిక వర్గాలను బలోపేతం చేయాలంటే వారికి లీడర్ షిప్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలకు సూచించినట్లు సమాచారం. ఇప్పటికే పార్టీ అంతర్గత సమావేశాలలో ఆ వర్గాల భవితవ్యంపై మాట్లాడిన నేపథ్యంలో ముఖ్యమంత్రి బాహాటంగా ఆ వర్గాలకు లీడర్‌షిప్ లు ఇవ్వాలని చెపుతుండటం గమనార్హం. దీంతో ఆయా సామాజిక వర్గాల వారిని దగ్గరకు తీసుకుని పదవులు కట్టబెట్టే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వాటిలో రజక సామాజిక వర్గంను ఎస్‌టి జాబితాలో చేరుస్తామని సిఎం ఎన్నికల హామీలో ఉన్న తరుణంలో వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్న నిర్ణయం పట్ల ఆ సామాజిక ఓట్లును కొల్లగెట్టేందుకు సిఎం ఇప్పటి నుంచే అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా వడ్డెర్లకు మైనింగ్ లీజులలో 15 శాతం ఇస్తామని చంద్రబాబు వెల్లడించిన నేపధ్యంలో ఆ వర్గాలు కూడా చంద్రబాబు పట్ల సానుకూలంగా ఉన్నాయి. బోయ సామాచిక వర్గంను పరిశీలిస్తే జనాబా నిష్పత్తిలో తక్కువగా ఉన్నప్పటికీ వారికి కూడా అవకాశాలు ఉండాలన్న భావనతో వారికి సైతం లీడర్‌షిప్‌కు అవకాశం కల్పించాలని చంద్రబాబు ఇప్పటికే ఎమ్మెల్యేలకు మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. విశ్వబ్రాహ్మణులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నప్పటికీ కొన్ని నియోజకవర్గాల్లో గెలుపోటములను శాసించే స్థాయిలో ఉండడంతో వారికి కూడా సరైన ప్రాతినిధ్యం కల్పించాలని చెప్పినట్లు తెలుస్తోంది.

**స్తబ్దుగా ఉన్న నేతలను యాక్టీవ్ చేయండి:**

అనాదిగా పార్టీకీ సేవలు అందించిన అనేక మంది నేతలు ప్రస్తుతం దూరంగా ఉన్నారని అలాంటి వారిని పిలిచి మాట్లాడి మళ్ళీ యాక్టీవ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఇది ఎన్నికల ముందు నుంచి చెబుతున్నటప్పటికీ కొందరు ఎమ్మెల్యేలు మాత్రమే అందరిని కలిసి పార్టీకీ సేవ చేసే విధంగా చూసుకున్నారన్నారు.వారి సహకారం కూడా పార్టీకీ అన్నీ విధాల కలిసి వచ్చాయన్న విషయాన్ని పార్టీ నేతలు మర్చిపోకూడదన్నారు. వారికి ఇవ్వవలసిన గౌరవాన్ని ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. కొందరు నేతలు ఎన్నికల తర్వాత అలాంటి నేతలను పట్టించుకోవడం లేదన్న విషయం తన దృష్టి వచ్చిందని ఎమ్మెల్యేలకు తెలిపినట్లు తెలుస్తోంది. భౌవిష్యత్తు పార్టీలో అసంతృప్తి రాకుండా చూసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది.



# గుంటూరులో 'డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో'

మొదటి పేజీ తరువాయి... రూపొందించిన ప్లే కార్డులు, స్లోగన్లు, పాటలు ప్రదర్శిస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ సమీపంలోని టిడ్కో గృహాల వద్ద నుండి ప్రారంభమై స్వర్ణ భారతి నగర్, జెకెసి కాలేజీ రోడ్డు, గుజ్జనగుండ్ల సర్కిల్, స్వామి థియేటర్ సెంటర్, పట్టాభిపురం ఫ్లై ఓవర్ మీదుగా జిల్లా పోలీస్ పరేడ్ మైదానం వరకు కొనసాగింది. టిడ్కో గృహ సముదాయాలు, స్వర్ణ భారతి నగర్, టిజెపిఎస్ కాలేజ్ సెంటర్లలో ప్రజలకు, యువత, విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సమావేశాలు నిర్వహించి, ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ అవగాహన లేకుండా సరదా కోసం, స్నేహం కోసం మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థులు, యువత జైలు పాలవుతు న్నారని వారి కుటుంబాలు ఆవేదనకు గురవుతున్నారని చెప్పారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి ఏర్పాటుచేసిన ఎన్ డి పి ఎస్ చట్టం చాలా కఠినమైనదని, ఒక్కసారి డ్రగ్స్ వినియోగిస్తూ పట్టుబడితే 10 నుంచి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారన్నారు. ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని, విదేశాలకు వెళ్లలేరని, వారి జీవితాంతం దేశంలో ఎక్కడ ఉన్న పోలీసులు నిఘా పెట్టి కొద్దిపాటి అనుమానం ఉన్న తిరిగి జైలుకు పంపుతారని వివరించారు. అవగాహన లేక డ్రగ్స్ కు అలవాటు పడి జైలు పాలైన పలువురి విద్యార్థులు, యువత విషాదగాథలను తెలియజేశారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలను అరికట్టడం అవగాహన కల్పిస్తున్న ఈగల్ విభాగంలో ప్రతి ఒక్కరు సభ్యులే అన్నారు. ముఖ్యంగా ప్రతి అమ్మ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించడంలో ఈగల్ కు బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. విద్యార్థులు, యువత తాత్కాలిక ఆనందం కోసం డ్రగ్స్ వినియోగానికి ఆకర్షణ కాకుండా తల్లులు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. నిరంతరం నిఘా పెట్టి పర్యవేక్షించాలని, వారి ప్రవర్తన పై కొద్దిపాటి అనుమానం ఉన్న ఈగల్ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం అందిస్తే ప్రాథమిక దశలోనే వారు డ్రగ్స్ అలవాటు పడకుండా రక్షించుకునే అవకాశం ఉంటుందని సూచించారు. . మాదకద్రవ్యాలు దేశభద్రత సంబంధించిన అంశమని, దేశాన్ని ప్రేమించే వారు డ్రగ్స్ ను వినియోగించరని తెలిపారు. ప్రస్తుతం దేశానికి పొరుగున ఉన్న కొన్ని దేశాలు నార్కోటిక్ టెర్రరిజం ద్వారా దేశంలో అలజడులు సృష్టించి అంతర్గతంగా బలహీన పరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారన్నారు. డ్రగ్స్ కొనుగోలు వల్ల చెల్లించే ఆదాయంలో ఎక్కువ భాగం టెర్రరిస్ట్ గ్రూపులు అసాంఘిక కార్యక్రమాల నిర్వహణకు అందుతుందన్నారు. రాష్ట్రంలోని దాదాపు 70 లక్షల మంది యువతను డ్రగ్స్ నుంచి కాపాడేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న అవగాహన ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.

**సరదాగా అనుకుంటే వ్యసనంగా మారుతుంది**

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు ఎక్కువుగా ఆకర్షితులు అవటానికి అవకాశం ఉన్న విద్యార్థులు, యువత లక్ష్యంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనార్ధాలు పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. సరదాగా డ్రగ్స్ ను వినియోగిస్తే వారికి తెలియకుండానే అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. అందువలన డ్రగ్స్ కు అలవాటు పడకుండా ముందస్తుగానే ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులు, యువతకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈగల్ విభాగం రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అరికట్టడానికి పకడ్బందీగా ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తోక్కు బ్రో వంటి కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. ప్రధానమంత్రి ఫిట్ ఇండియా ఉద్యమంలో బాగంగా ప్రజలు ఫిట్ గా ఉండాలంటే సైకిల్ త్రొక్కాలని పిలుపునిచ్చారన్నారు. మంచి శారీరక దారుఢ్యం వలన మనసు ప్రశాంతంగా ఉండి డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండే అవకాశం ఉందన్నారు. అందువలన యువత సైకిల్ తొక్కే వ్యాయామాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు. జిల్లా పోలీస్ శాఖ మాదక ద్రవ్యాలపై అవగాహన కోసం నిర్వహిస్తున్న సంకల్పం కార్యక్రమంకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన పూర్తి సహకారం అందిస్తామన్నారు.

**కిక్కు కోసం తీసుకుంటే జీవితం చిత్తు..**

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వినియోగం, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆకతాయి తనంగా, కిక్ కోసం తీసుకునే ఈ గంజాయి, మాదక ద్రవ్యాలు మరణానికి తీసుకెళ్తాయని, స్నేహితులు, సహచరులు అడిగారని, ఒత్తిడి నుండి బయటకు రావాలని ఈ డ్రగ్స్ కి అలవాటు పడితే క్రమంగా అది మిమ్మల్ని బానిసలుగా మార్చి, మీ జీవితాలను చిత్తు చేస్తాయని కావున జాగ్రత్త వహించాలన్నారు. ఎవరైనా గంజాయి వినియోగం, విక్రయం మరియు సరఫరా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కి గాని, డయల్ 112 నంబర్ కి గాని, స్థానిక పోలీస్ వారి దృష్టికి గానీ తీసుకురావాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. గుంటూరు నగర వీధుల్లో ఒక ప్రవాహంలా సాగిన ఈ "డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో" సైకిల్ ర్యాలీ కార్యక్రమం ప్రజలందరికీ మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల గురించి ఒక మేల్కొల్పులా సాగింది. పెద్ద ఎత్తున విద్యార్థులు, ప్రజలు, సైక్లిస్టులు, పోలీసులు సుమారు 500 మంది ఈ ర్యాలీలో పాల్గొనగా ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

# ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం

మొదటి పేజీ తరువాయి... నిర్వహించారు. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. ఈ రాజకీయాలు మనకు అవసరమా అని ఆనాడు బ్రాహ్మణి అడిగారు. అమెరికాలో, హైదరాబాద్ లోని స్టేడియంలో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి సుమారు 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. ధైర్యం ఇచ్చారు. ఈ వేదికపై నిల్చొని మాట్లాడుతున్నానంటే మీరు అండగా నిలవడం వల్లే.

**ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు**

ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ గారు. సంక్షేమాన్ని భారతదేశానికి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. గతంలో మనల్ని మదరాసీలు అనేవారు. మదరాసీలు కాదు.. తెలుగువాళ్లం ఉన్నామని దేశానికి చాటిచెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్ గారు. అభివృద్ధి చేసి ఎన్నికల్లో గెలవవచ్చని నిరూపించిన వ్యక్తి చంద్రబాబు గారు. ఐటీ చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు గారు చెబితే.. కంప్యూటర్లు అన్నం పెడతాయా అని ఆనాటి ప్రతిపక్ష నేతలు ఎగతాళి చేశారు. ఇప్పుడు మిమ్మల్నందరినీ అడుగుతున్నా.. కంప్యూటర్ అన్నం పెడుతోందా అని. హైదరాబాద్ కు పెద్దఎత్తున ఐటీ కంపెనీలు తీసుకువస్తే విమర్శించారు. మీరొక్కసారి హైటెక్ సిటీకి వెళితే.. గుర్తుపట్టలేని పరిస్థితి. చంద్రబాబు గారు ఐటీని పరిచయం చేసిన తర్వాత ఈ రోజు బెంగళూరుకు హైదరాబాద్ పోటీ ఇస్తోంది. చంద్రబాబు గారి వయసు 75 ఏళ్లు. 20 ఏళ్ల కుర్రాడిలా పరిగెడుతున్నారు. ఆయన స్పీడ్ ను ఇంకా అందుకోలేకపోతున్నా. ఏదో ఒకరోజు ఆయన స్పీడ్ కు దరిదాపుల్లోకి వస్తానని భావిస్తున్నా. గతంలో ఐటీ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ. ఆయన ముందుచూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికే అది ఒక అదృష్టం అన్నారు..

**స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారింది**

దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ లు ఉన్నాయి. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్రంలో ప్రధాని మోదీ గారి నాయకత్వం, ఏపీలో చంద్రబాబు నాయకత్వం, మరో వైపు నాకు అన్నసమానమైన పవనన్న నాయకత్వంతో మనం ముందుకు వెళ్తున్నాం. ఈ రోజు స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారింది. 2019 నుంచి 2024 వరకు మేం ఏపీ నుంచి వచ్చాం అని చెప్పుకునేందుకు సిగ్గపడే వాళ్లం. ఈ రోజు అన్ని రంగాల్లో ఏపీ స్పీడ్ గా ముందుకు వెళ్తోంది. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అనంతపురం జిల్లాను ఆటోమోటివ్ హబ్ గా చేశాం, కర్నూలులో పెద్దఎత్తున రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం, అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు తీసుకువస్తున్నాం. చిత్తూరు, కడపకు ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, నెల్లూరు జిల్లాకు డైవర్సిఫైడ్ మాన్యుఫ్యాక్చరింగ్, సోలార్ సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువచ్చాం. ప్రకాశంను సీబీజీ హబ్ గా తయారుచేస్తున్నాం. కృష్ణా, గుంటూరులో రాజధానితో పాటు క్వాంటమ్ కంప్యూటర్ తీసుకువస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. రిఫైనరీలు, అనేక మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువస్తున్నాం. ఉత్తరాంధ్రకు వచ్చేసరికి ఐటీ, ఫార్మా, మెడికల్ డివైసెస్ మాన్యుఫ్యాక్చరింగ్ తో పాటు ఆర్సెల్లర్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ ను కూటమి ప్రభుత్వం తీసుకువస్తోంది. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు గంగాధర నెల్లూరులో రోడ్డు పక్కన బజ్జీలు విక్రయించే మోహన అనే మహిళను కలిశాను. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారని అడిగినప్పుడు.. తన ఇద్దరు పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తే చాలని ఆమె చెప్పారు. కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఆ రోజే నిర్ణయించుకున్నా. మేం



తిరగని దేశాలు లేవు. గత 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 16 లక్షల మందిగి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే మూడు నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

**విడాకులు ఉండవు, మిస్ ఫైర్ లు ఉండవు, క్రాస్ ఫైర్ లు ఉండవు**

ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్, ఒడిశాలో ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల అభివృద్ధి జరిగింది. రాష్ట్రంలో ఐదు కాదు.. పది కాదు.. పదిహేనేళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం ఖాయం.. కలిసికట్టుగా పనిచేస్తామని పవనన్న పదేపదే చెబుతున్నారు. ఆంధ్రులందరూ గర్వపడే విధంగా ముందుకు వెళ్తాం. విడాకులు ఉండవు, మిస్ ఫైర్ లు ఉండవు, క్రాస్ ఫైర్ లు ఉండవు. ఎన్డీయే కూటమి రాబోయే పదేళ్లు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుంది. కలలకు రెక్కలు పేరుతో వచ్చే ఏడాది నుంచి విదేశాల్లో చదువుకునే వారికి అండగా నిలవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఏపీ ఎన్ఆర్టీ మీకు అండగా నిలుబడుతోంది. విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఏపీ ఎన్ఆర్టీ మీకు అండగా ఉంటుంది.

**చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదు**

రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుంది. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేం ఎలాంటి కక్షసాధింపులకు పాల్పడటం లేదు. నా తల్లిని అవమానించిన వారిని వదిలిపెట్టను. మీ తల్లిని అవమానించినా వదిలిపెట్టను. నా తల్లి బాధ, ఆవేదనను చూసిన వాడిని. మా అమ్మ ఏనాడూ రాజకీయాల్లోకి రాలేదు. వారి నాన్న ముఖ్యమంత్రి, భర్త ముఖ్యమంత్రి. కానీ ఒక్క పోస్టింగ్ కానీ, కాంట్రాక్ట్ లో కానీ ఏనాడూ ఇన్ వాల్వ్ కాలేదు. అలాంటి తల్లిని శాసనసభ సాక్షిగా అవమానిస్తే వదిలిపెట్టే ప్రసక్తే ఉండదు. మీకు ఎలాంటి డౌట్ వద్దు. వారు అవమానించారని మనం అవమానించకూడదు. స్త్రీలను గౌరవించాలని మంత్రి నారా లోకేష్ అన్నారు.

# రూ.5 వేలకే ఈ-సైకిల్

మొదటి పేజీ తరువాయి... ఏర్పాట్లు చేస్తోంది. ఈ పథకానికి తొలి అడుగు సీఎం చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గమైన కుప్పంలో పడనుంది. అక్కడ మొదటి విడతగా ఈ-సైకిళ్ల పంపిణీ ప్రారంభం కానుంది. విద్యార్థులు, యువత, ఉద్యోగులకు ఈ విధానం ప్రత్యక్ష లాభం చేకూర్చేలా కార్యాచరణ రూపొందించారు. అమ్మాయిలు, అబ్బాయిలకు వేర్వేరు డిజైన్‌లు, అవసరాలకు అనుగుణంగా మోడళ్లను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇంధన వ్యయం తగ్గించడం, కాలుష్యాన్ని నియంత్రించడం, ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించడం ఈ పథక లక్ష్యాలుగా పేర్కొంది.ఈ నిర్ణయంతో రాష్ట్రంలో ఈ-మొబిలిటీకి వేగం పెరుగుతుందని, సామాన్యుడి జీవనశైలిలో మార్పు వస్తుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఎర్రదొడ్డి గంగమ్మ దేవాలయం ఈవో చోరికి పాల్పడిన ఘటనపై

# సీఎం సీరియస్

మొదటి పేజీ తరువాయి... కృష్ణను సస్పెండ్ చేయాల్సిందిగా దేవదాయ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఈవో మురళి కృష్ణ ను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ ఉన్నత అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే చోరికి ప్రయత్నించిన ఈవో మురళీకృష్ణపై కేసు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. స్థానిక దేవాదాయ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు..ప్రాథమిక విచారణలో చోరీ నిర్ధారణ కావడంతో అతన్ని అరెస్ట్ చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా వ్యవహరించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.




# వైజాగ్ లో సైక్లింగ్ ట్రాక్

**సివిక్ అప్పోజిషన్ ఆఫ్ ఇండియా' అనే సంస్థ ఎక్స్ వేదికగా చేసిన ఓ పోస్టుకు బదులిస్తూ సీఎం చంద్రబాబు హామీ**

**అమరావతి (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం నగర అభివృద్ధిపై కీలక ప్రకటన చేశారు. నగరంలో త్వరలోనే ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 'సివిక్ అప్పోజిషన్ ఆఫ్ ఇండియా' అనే సంస్థ ఎక్స్ వేదికగా చేసిన ఓ పోస్టుకు బదులిస్తూ సీఎం ఈ హామీ ఇచ్చారు. విశాఖ నగరంలో పాదచారులకు అనువుగా ఉన్న ఫుట్‌పాత్‌లు, ఆహ్లాదాన్ని పంచే పచ్చదనాన్ని ఆ సంస్థ ప్రశంసించింది. ఈ విషయంలో బెంగళూరు కంటే విశాఖ ఎంతో మెరుగ్గా ఉందని పేర్కొంది. సరైన వసతులు కల్పిస్తే దేశంలో తదుపరి ఐటీ హబ్‌గా ఎదిగే సత్తా విశాఖకు ఉందని అభిప్రాయపడింది. ఇదే స్ఫూర్తితో నగరంలో సైక్లింగ్ లేన్లను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను ట్యాగ్ చేస్తూ కోరింది. ఈ ట్వీట్‌పై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. "విశాఖలో నడకకు అనువైన ఫుట్‌పాత్‌లు, పెరిగిన పచ్చదనం నగరవాసులకు, పర్యాటకులకు మంచి అనుభూతిని పంచుతున్నందుకు సంతోషంగా ఉంది. నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నాం. ఈ దిశగా త్వరలోనే సైక్లింగ్ ట్రాక్‌లను కూడా ప్రారంభిస్తాం" అని ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

# సామాన్యుడికి చేరువ కావడమే లక్ష్యం

**- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**

**- నర్సీపట్నంలో సిఎంఆర్ నూతన జ్యువెలరీ షోరూమ్ ప్రారంభం**





**నర్సీపట్నం ,డిసెంబర్ 7 (మనసులో మాట)..** సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన బంగారాన్ని అందుబాటులోకి తేవడమే సిఎంఆర్ సంస్థ లక్ష్యమని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఆదివారం నర్సీపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఎంఆర్ జ్యువెలరీ భారీ షోరూమ్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సతీమణి మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి దంపతులు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో సిఎంఆర్ అంటే ఒక బ్రాండ్ అని, అంతకుమించి అది ప్రజల నమ్మకమని కొనియాడారు. ఉభయ రాష్ట్రాల్లో కలిపి 45 వస్త్ర దుకాణాలతో పాటు, ఇది 14వ జ్యువెలరీ షోరూమ్ అని తెలిపారు. ఆడపిల్లల పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు బంగారం కొనాలంటే పేద, మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండేలా సిఎంఆర్ యాజమాన్యం ధరలను నిర్ణయించడం అభినందనీయమన్నారు. మన నర్సీపట్నంలో ఇంతటి భారీ షోరూమ్ ఏర్పాటు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ కేవలం వ్యాపారవేత్తగానే కాకుండా, సామాజిక సేవకుడిగా మంచి గుర్తింపు పొందారని అయ్యన్న ప్రశంసించారు. గతంలో నర్సీపట్నంలో శిథిలావస్థలో ఉన్న శ్మశాన వాటికను చూసి చలించిపోయిన వెంకటరమణ, సుమారు రూ. 30 లక్షలు వెచ్చించి దానిని పార్కులా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. సాధారణంగా గుడులకో, బడులకో విరాళాలు ఇస్తారని, కానీ అన్ని వర్గాల వారికి ఉపయోగపడే శ్మశాన వాటికను అభివృద్ధి చేయడం గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్తులో విద్యా సంస్థలు, ఆసుపత్రుల నిర్మాణానికి సాయం చేసి పేదలకు అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన సిఎంఆర్ యాజమాన్యాన్ని కోరారు.

సిఎంఆర్ అధినేత వెంకటరమణ మాట్లాడుతూ నర్సీపట్నం ప్రజలు బంగారం కొనుగోలు కోసం విశాఖపట్నం వెళ్లే అవసరం లేకుండా, ఇక్కడే అన్ని హంగులతో భారీ షోరూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. రాబోయే తరాలకు నచ్చే విధంగా లేటెస్ట్ డిజైన్స్, తక్కువ తరుగు, రీజనబుల్ ధరలతో 916 కేడీఎం బంగారాన్ని అందిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రత్యేకంగా వెండి విభాగాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ షోరూమ్ ద్వారా స్థానికంగా సుమారు 200 మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాలుమూరి బంగారు రాజు, సిఎంఆర్ కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆత్మరక్షణకు కరాటే

**- సినీ హీరో సుమన్**

**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 7..** గాజువాక ఉక్కునగరం సీ భవన్ లో ఆంధ్ర ప్రదేశ్ వడోకాయ్ కరాటే డు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కరాటే గ్రేడింగ్ బెల్ట్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రముఖ సినీ హీరో మరియు మార్షల్ ఆర్ట్స్ చైర్మన్ సుమన్ తల్వార్ , గౌరవ అతిథిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసంతో పాటు ఏకాగ్రత కూడా పెరుగుతుందని అన్నారు. పలువురు విద్యార్థులకు కరాటేలో వైట్,యెల్లో,బ్లూ,గ్రీన్,బ్రౌన్,ఆరెంజ్, బ్లాక్ బెల్టులు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. అనంతరం అతిథులకు సాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసారు. కార్యక్రమంలో సౌత్ ఇండియా అధ్యక్షుడు సీనియర్ కోచ్ సతీష్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి అంబు,అతిథులు గూటూరు శంకరరావు,గంధం వెంకటరావు, ప్రగడ నాగేశ్వరరావు,కోచ్లు గోవర్ధన్, సరస్వతి,రాజేశ్వరి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ సరళిని పరిశీలించిన

# ఏపీ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్





**అరకులోయ, డిసెంబర్ 7 (మనసులో మాట):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 లో భాగంగా 2002 ఓటర్లను 2025లో ఉన్న ఓటర్ల జాబితాలో సరిపోల్చి ఖచ్చితమైన ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ చేసేందుకు అనుసరించే మేకింగ్ ప్రక్రియను బిఎల్వోలు సకాలంలో పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వివేక్ యాదవ్ తెలిపారు.పోలింగ్ కేంద్రాలలో 2002 - 2025 ఓటర్ల జాబితా ఆధారంగా ఓటర్లను అనుసంధానించి మ్యాపింగ్ ప్రక్రియను జిల్లాలో శత శాతం పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం అరకులోయ నియోజక వర్గం అనంతగిరి మండలంలో కొత్తూరు పంచాయతీ శివలింగాపురం గ్రామంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నందు ఉన్న పోలింగ్ కేంద్రాలు280మరియు281( పోలింగ్ బూత్ ) పరిశీలించి, బూత్ లెవెల్ అధికారులు (బి ఎల్ వో ) లతో మాట్లాడారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా బి ఎల్ వో లు ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్ లను ఏ విధంగా మ్యాపింగ్ చేస్తున్నారో విధానాన్ని ఏ పిచ్చి ఎలక్ట్రోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ తెలుసుకున్నారు. మ్యాపింగ్ చేసే విధానాన్ని 2002 సంవత్సర ఓటర్ల జాబితాతో సరి పోలుస్తూ 2025 ఉండే ఓటర్లను మ్యాపింగ్ చేయడం కోసం బి ఎల్ వో లు క్షేత్ర స్థాయిలో ఎలా పనిచేస్తున్నారో ఆయనపరిశీలించారు. ఏ ఒక్క ఓటరు మ్యాపింగ్ చేయకుండా ఏ ఒక్క పోలింగ్ కేంద్ర పరిధి ఉండకూడదని మరియు అందరూ మ్యాపింగ్ ద్వారా పోలింగ్ కేంద్రానికి అనుసంధాన మవ్వాలన్నారు. ప్రొగేనీ మాపింగ్ ద్వారా ఓటర్లను వారి బంధువులను మ్యాపింగ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు పాటించాలన్నారు . 280 పోలింగ్ కేంద్రము బిఎల్ఓ 60 శాతానికి పైగా ఓటర్లను మ్యాపింగ్ చేసినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. బూత్ ఏజెంట్లు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడుతూ మ్యాపింగ్ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉంటే నియోజవర్గ స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు, బి ఎల్ వో లకు సహకరించాలని18సంవత్సరాలు నిండిన వారికి కొత్తగా ఓటర్లను నమోదు చేసే ప్రక్రియ నిరంతరంగా చేపట్టాలని, మరణించిన ఓటర్లను, శాశ్వత వలస అయిన ఓటర్లను అత్యంత శ్రద్ధ వహించి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారి విధి విధానాలకు అనుగుణంగా వాటిని తొలగించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ మరియు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, పాడేరు ఇంచార్జ్ ఆర్డీవో మరియు అరకులోయ నియోజకవర్గ ఈఆర్వో ఎం.వి.ఎస్ లోకేశ్వరరావు, అనంతగిరి, అరకులోయ మండలాల తహశీల్దార్లు ఎం.వీరభద్రాచారి, కుమార స్వామిలతో పాటు ఎలక్షన్ సూపర్వైజర్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తుపదార్థాలకు

# దూరంగా ఉండాలి

**- పాయకరావుపేట సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం**





**పాయకరావుపేట డిసెంబర్ 7 మనసులో మాట..** స్థానిక శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ అయినా స్పేసెస్ డిగ్రీ కళాశాల,జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవ శిబిరం,అరట్లకోట నాలుగో రోజు కార్యక్రమంలో భాగంగా "మాదకద్రవ్యాలకు నో చెప్పండి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాయకరావుపేట ఎస్.ఐ పురుషోత్తం విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని విద్యార్థులకు సూచించారు. వ్యక్తిగత వికాసానికి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి ఎన్ఎస్ఎస్ ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి పి. భాస్కరరావు,గ్రామ సర్పంచ్ పి.అప్పలనరస, వేముల వెంకటేశ్వరరావు,ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు జరగనున్న ప్రజా దర్బార్

## హాజరుకానున్న అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి, డిసెంబర్ 7 (మనసులో మాట):** అనకాపల్లి పట్టణం లో గుండాల జంక్షన్ సమీపంలోని ఆర్ ఓ ఆఫీస్ లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్ ) కార్యక్రమం ఈనెల 8 న ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించనున్నారు. ముఖ్య అతిధిగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ హాజరుకానున్నారని నిర్వహకులు తెలిపారు. అందువల్ల ఈ కార్యక్రమానికి జివిఎంసి 80, 81, 82, 83,84 వార్డుల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళా సోదరీమణులు, వార్డుల పరిధిలో ఉన్నటువంటి ప్రజలను చైతన్యపరిచి, వారి సమస్యలకు పరిష్కారాన్ని చూపుటకు ఈ వేదికను వినియోగించుకోవాలని జనసేన పార్టీ కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.



## నర్సీపట్నంలో సందడి చేసిన

# నిధి అగర్వాల్

**నర్సీపట్నం, డిసెంబర్ 7 (మనసులో మాట)..** అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో సినీనటి నిధి అగర్వాల్ సందడి చేశారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ జ్యూవెలరీ దుకాణాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు డిజైన్లను ఆవిష్కరించారు. అనంతరం అభిమానులతో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తొలిసారి నర్సీపట్నానికి వచ్చా. ఈ పట్టణం ఎంతగానో నచ్చిందని చెప్పారు. అభిమానుల కోరిక మేరకు డ్యాన్స్ చేస్తూ వారిని ఉత్సాహపరిచారు.

## పెదగంట్యాడ లో ఉచిత వైద్య శిబిరం




**గాజువాక (మనసులో మాట)డిసెంబర్ 7..** పెదగంట్యాడ జంక్షన్ వద్ద డా.బి.ఆర్ అంబేత్కర్ వర్ధంతి సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంపు ఎమ్ వి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ ములకలపల్లి వంశీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జరిగింది. ముఖ్య అతిధిగా జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి విచ్చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంబేత్కర్ లాంటి మహనీయుల సేవలను జీవితాంతం స్మరించుకుంటు వాళ్ళ జయంతి, వర్ధంతి రోజున ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు చెయ్యాలని ఇంత మంచి మెడికల్ క్యాంపు నిర్వహించిన ఎమ్ వి చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించారు ఈ అవకాశాన్ని పెదగంట్యాడ ప్రాంతం ప్రజలు ఉపయోగించుకోవలసిందిగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డా,, కెల్విన్ , టీడీపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పులి వెంకట రమణ రెడ్డి , దుర్గవాణిపాలెం గ్రామ అధ్యక్షులు గంట్యాడ గురుమూర్తి , వైసీపీ రాష్ట్ర ఎస్.సి సెల్ మారుడుపూడి పరదేశి , రౌతు గోవిందరావు , క్యాంపు మేనేజర్ గణపతి , జ్యోతి రెడ్డి , కాకినాడ పరదేశి , గంట్యాడ గురుమూర్తి , కనకరాజు , గురుమూర్తి కోకిల (స్టూడియో), జ్యోష్న ,యోగి మరియు స్థానికులు పాల్గొన్నారు.

## సోషల్ మిడియా వేదికగా ప్రారంభమైన

# స్థానిక ఎన్నికల ప్రచారం





**ఎస్. రాయవరం, డిశంబర్ 7,(మనసులో మాట):** స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వాహణకు సంబంధించి పభుత్వం ఎటువంటి ప్రకటన చేయనప్పటికి పదవులు ఆశిస్తున్న అభ్యర్థులు సోషల్ మిడియా వేదికగా తమ గ్రామాల్లో ప్రచారం ప్రారంభించారు.ఈ సారి ఎన్నికల్లో యువత ఎక్కువగా పోటీలో పాల్గొనేందుకు అసక్తిచూపుతుండటం విశేషం. రాష్ట్ర ఎన్నికల కమిషన్ గ్రామసర్పంచ్ లపదవికాలం ముగియకముందే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నప్పటికీ, ఎన్నికలు నిర్వహణకు ప్రభుత్వం నుండి ఎటువంటి సానుకూల ప్రకటన ఇప్పటివరుకు రాలేదు. రిజర్వేషన్ లు తదితర అంశాలుపై స్పష్టత రావలిసి ఉన్నప్పటికి పోటీకి అసక్తి చూపే అభ్యర్థులు మాత్రం తమ ప్రచారం కొనసాగిస్తున్నారు. ఎస్. రాయవరం మండలంలోని వాకపాడు, తిమ్మాపురం తదితర గ్రామాల్లో పోటీచేసేందుకు అసక్తిచూపుతున్న అభ్యర్థులు తమ అనుచరులు ద్వారా సోషల్ మిడియాలో ప్రచారం సాగిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పదవులు ఆశిస్తున్న వారి సంఖ్య అధికంగా ఉన్నప్పటికి కొంత మంది బైట పడకుండా తమ ప్రయత్నం కొనసాగిస్తుండటం విశేషం. మొత్తం మీద గ్రామాలలో స్థానిక ఎన్నికలు వేడి ప్రారంభం అయ్యింది.

# మీ బుద్ధి ఇంక మారదా?




**విజయనగరం (మనసులో మాట) డిసెంబర్ 7:** పుట్టుకతో వచ్చిన బుద్ధులు పుడకలతో కానీ పోవు...అన్నది సామెత. అది సాక్షాత్ మన నాయకులకు... ప్రజాప్రతినిధులకు వర్తిస్తుంది. వీళ్ళకి పెద్దగా చదువు.. సంధ్యా లేకపోయినా....చిన్న పదవుంటే చాలు....ఒక ఐఏఎస్...ఐపిఎస్‌లా చక్రం తిప్పుతారు. పెద్ద చదువులు చదువుకున్న వాళ్ళకి ఇంగిత జ్ఞానం ఉంటుంది. వీళ్ళకి అదీకూడా ఉండదు. అధికారులమీద...సిబ్బంది మీద విరుచుకుపడతారు. ఎక్కడో ఒకటో అర అయితే సర్దుకోవచ్చు...ఎప్పుడో ఏదో ఫ్రస్టేషన్‌లో అన్నారని...ఊరుకోవచ్చు. కానీ నిత్యం అదే ధోరణి అయితేనే...చిరాకు అన్పిస్తుంది.ఇది ఎక్కడి భాగోతమో కాదు. విజయనగరం పురపాలక సంఘంలో హడావిడే. గతంలో మనసులో మాట పదేపదే హెచ్చరించిది. కానీ కాస్త అయినా మార్పురాలేదని పలువురు నగరపాలక సిబ్బంది వాపోతున్నారు. ఓ మాజీ ఎమ్మెల్యేకి ముఖ్య అనుచరుడు ఆయన. నగర పాలక సంస్థలో కీలకనేత. వార్డుస్థాయి నాయకుడైనప్పటికీ, అన్ని సెక్షన్ లను తన గుప్పిట్లో పెట్టుకొని పెత్తనం చెలాయించే సమర్థుడు. అందరూ ఆయన నీడ కింద పని చేయాల్సిందే. ఏ పని జరగాలన్నా , చేయాలన్నా, ఏ ఫైలు కదలన్నా, కావాలన్నా ఆయన అనుమతి ఉండాల్సిందే. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆయన హవా కొనసాగించాల్సిందే. కొన్ని సందరాల్లో అధికారులకు, ఉద్యోగులకు ఆయనే దిశానిర్దేశం చేస్తాడు. మాట వినకపోతే పదున్కెన హెచ్చరికలతో బెదిరిస్తాడు. తాను అనుకున్న విధంగానే కూటమి నేతలను నగర పాలక సంస్థ కార్యాలయానికి రాకుండా కట్టడి చేయడంలో సఫలీక ృతులయ్యాడు. ఇదెక్కడో రాయలసీమ జిల్లాల్లో జరుగుతున్న తతంగం కాదు. విజయనగరం జిల్లా కేంద్రంలో నగర పాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారం. ఇంత జరుగుతున్నా కూటమి నేతలకు చీమ కుట్టినట్లైనా లేదు. టీడీపీ, జనసేన, బిజెపి నేతలు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏం జరుగుతుందో పట్టించుకోవడం లేదు. గత అయిదేళ్లలో భ్రష్టుపట్టిన నగర పాలన కూటమి ప్రభుత్వంలోనైనా మహర్దశ పడుతుందని ఆశించిన నగరవాసులకు నిరాశే ఎదురవుతోంది. నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏం జరుగుతుందో ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు తొంగి చూడటం లేదు. జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఉన్నా.. లేనట్లేనని.. నగరవాసులు చెప్పుకుంటున్నారు. ఒక ముఖ్యమయిన సంస్థని కూటమి ప్రజాప్రతినిధులు ఏ ఎమ్మెల్యేలు...ప్రజాప్రతినిధులు....చూసిచూడనట్టు ఒదిలివేయడంతో ఆ నేత చేసేపనికి వీరి మద్దతు కూడా ఉందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆ కార్పొరేటర్ హవాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను, జూనియర్ అసిస్టెంట్లను ఇన్ ఫార్మర్లుగా పెట్టుకున్నారు .కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాలను ఎప్పటికప్పుడు ఆయనకు ఇన్ ఫార్మర్లు చేరవేస్తుంటారు. ఉద్యోగం కన్నా కార్యాలయంలో జరుగుతున్న కార్యకలాపాలపైనే వారు ఎక్కువగా దృష్టి పెడుతున్నారు. అంతేకాకుండా ఆ నేత అండదండలతో కార్యాలయాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుని కొంతమంది ఉద్యోగులు బరితెగింపుగా వ్యవహరిస్తున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. తమను ఎవరూ ఏమీ చేయలేరనే ధీమాతో ఉన్న వీరి వెనుక ఆ కీలక నేత సపోర్ట్ ఉందనేది కాదనలేని నిజం.



## మనస్థాపంతో యువకుడు మృతి

**వి మాడుగుల డిసెంబర్ 7 (మనసులో మాట)..** మాడుగుల మండలంలోని జమ్మా దేవి పేట గ్రామానికి చెందిన మట్ట బాలు(19) శుక్రవారం సాయంత్రం మృతి చెందినట్లు మాడుగుల ఎస్సై నారాయణరావు తెలిపారు. గత ఏడాది ఇంటర్మీడియట్ చదువు పూర్తి చేసి న తరువాత ఖాళీగా ఉంటున్నాడని తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపానికి గురై అదే గ్రామంలో ఉంటున్న అమ్మమ్మ గారి ఇంటి మేడపై చీరతో ఉరివేసుకొని మృతి చెందినట్లు తల్లి మట్ట లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వారిని పోలీసులు తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## 15 వ ఆర్థిక నిధులు ఎక్కడ ఖర్చు చేశారు

**- శ్వేత పత్రం విడుదల చెయ్యండి**
**- బూదరాళ్ళు పంచాయతీ**
**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తుంది**



**గూడెం/సీలేరు డిసెంబర్ 07: (మనసు లో మాట).** అల్లూరి సీతారామరాజు జిల్లాలో కొయ్యూరు మండలం బూదరాళ్ళు పంచాయతీ లో 15 వ ఆర్థిక నిధులు ఎక్కడ ఖర్చు చేశారు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుపతి రావు, వైఎస్ ఆర్ సీపీ పంచాయతీ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, జిల్లా కార్యదర్శి సూరిబాబు ప్రశ్నించారు.దీనికి మీరు శ్వేత పత్రం విడుదల చెయ్యండి ప్రజలంతా తెలుసుకోవాలి అని వారు అన్నారు. ఇందుకు సంబంధించి ఎక్కడా ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదు గనుక పంచాయతీ సర్పంచ్ సమాధానం చెప్పాలి చాలా అపోహలున్నాయి రూపాయి తో సహా లెక్క తేలాలి అని మేము ఆడుతున్నాం మీరు సమాధానం చెప్పాలి ఈ నిధులు ఎక్కడ ఖర్చు చేసి ప్రతి పైసా కూడా నీటి పాలు కాకూడదు కాబట్టి లెక్కలు తేల్చండి అన్నారు.

## గంగాలమ్మ గుడిలో సర్పంచ్ మొక్కు

**- హాజరైన మాజీ ఎమ్మెల్యే**



**కొయ్యూరు డిసెంబర్ 7 (మనసులో మాట):** తన స్వగ్రామమైన గుజ్జుమానుపాకలు గ్రామంలోని శ్రీ గంగాలమ్మ గుడిలో కొండగోకిరి సర్పంచ్ ముసిలి నాయుడు మొక్కు తీర్చుకున్నారు. సర్పంచ్ ఆహ్వానం మేరకు పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఆలయానికి విచ్చేసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్,మాజీ ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ,జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి,పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

## మంచాల గదబూరులో కోటి సంతకాల సేకరణ



**చీడికాడ, డిసెంబర్ 7, (మనసులో మాట)..** మండలంలో మంచాల గదబూరు గ్రామంలో వైసిపి నాయకులు పాటూరు రమణ ఆధ్వర్యంలో వైసిపి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాటూరు రమణ మాట్లాడుతూ మాజీ ఉపముఖ్యమంత్రి మూ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆదేశాల మేరకు మంచాల గదబూరు గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు ఇప్పటికే మంచాల పంచాయతీలో 400 గృహాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేయడం జరిగింది అన్నారు ఇప్పుడు 150 మంది చేత మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపాలని సంతకాల సేకరణ చేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. త్రిమూర్తులు**




**అనకాపల్లి, డిసెంబర్ 7 (మనసులో మాట):** గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. త్రిమూర్తులు అన్నారు. స్థానిక గవరపాలెం పార్క్ సెంటర్ లో ఆదివారం ఆరోగ్యమే మహాభాగ్యం సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్థాలు లాంటివి ప్రజల జీవితాలను ముఖ్యంగా విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేస్తున్నాయన్నారు. విశాఖ జిల్లా గొర్రెలు మేకలు పెంపకం దారుల సహకార సొసైటీ అధ్యక్షులు గంటా శ్రీరాం మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హాని చేస్తాయన్నారు. శ్రీ భోగలింగేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ ఇలాంటి సమస్యలు పరిష్కారం కోసం స్థానిక సంస్థలు, ప్రజా సంఘాలు, ప్రజలు ప్రతి ఒక్కరు కదిలి చుట్టూ ఉన్న ప్రజలను చైతన్యపరచాలన్నారు. అనకాపల్లి యల్లయ్య కాలువ అధ్యక్షులు పెద్ద మహాలక్ష్మినాయుడు మాట్లాడుతూ ఇలాంటి వాటి నిర్మూలనకు అందరూ ముందుకు రావాలన్నారు. సంస్థ కార్యనిర్వాహకులు పెంటకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో గంజాయి మత్తు పదార్థాలు వాడకం ప్రమాదకరంగా తయ్యారయ్యిందన్నారు. ఉత్పత్తి, వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి 80 వార్డు నాయకులు కొణతాల భాస్కరరావు, సంతోషిమాత దేవస్థాన మాజీ చైర్మన్ దాడి వాసు, మద్దాల శ్రీనివాసరావు, ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు మల్ల చంద్రశేఖర్, మెడిటేటర్ సూర్యనారాయణ, సంస్థ అనకాపల్లి కార్యదర్శి కోరాడ అప్పలరాజు, సీనియర్ సిటిజన్ సంస్థ అధ్యక్షులు కాండ్రేగుల అప్పారావు, శివప్రసాద్, రైతు సంఘం నాయకులు కాళ్ళ తేలయ్యబాబు, కార్మిక నాయకులు శ్రీనివాస్, ఎం.వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**ఎస్. రాయవరం (మనసులో మాట ) డిశంబర్ 7:** ఎస్. రాయవరం మండలం రేవుపోలవరం, కొత్త రేవుపోలవరం గ్రామాల పరిధిలో ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసారు . యజ్జల ముసలమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు యజ్జల బంగారు చిట్టితన స్నేహితులతో కలిసి ఆదివారం వృద్ధులు కు దుప్పట్లు అందజేశారు. చలికాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు చలి నుంచి రక్షణ పొందేందుకు ఈ దుప్పట్లను అందజేస్తున్నామని బంగారు చిట్టి తెలిపారు. వృద్ధులు శీతాకాలంలో తీసుకోవలసిన ఆరోగ్య, జాగ్రత్తలపై సూచనలు చేసారు. ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ గత కొన్నేళ్లుగా సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, గ్రామ ప్రజలకు సేవలు అందిస్తూ వస్తోంది. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, స్థానికులు బంగారు చిట్టిని అభినందించారు. కార్యక్రమంలో కోడ లోవరాజు, గనగళ్ల మధు, దూడ నూకరాజు, గరికిన రమణ, గరికిన గోవిందు, గనగళ్ల శ్రీను, ఎరిపల్లి ముసిలి, కంబాల అనీల్, చోడిపల్లి లోవరాజు, బత్తిన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# షేరీన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వస్త్రాలు దానం

**- సంస్థ చైర్మన్ ప్రసన్నకుమారి సిబ్బంది**



**గూడెం/సీలేరు (మనసులో మాట) డిసెంబర్ 07:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు డివిజన్ పరిధిలో డుబ్రిగూడ మండలం లో ఉన్న అనాథ పిల్లలకు బట్టలు వితంతు ముసలి అవ్వ తాతలకు చీరలు పంపిణీ చేశారు.సంస్థ చైర్మన్ ప్రసన్నకుమారి సిబ్బంది తో పాటు పాల్గొన్న ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ యొక్క సంస్థలు రెండు జిల్లాల్లోని పనిచేస్తుంది ఇటీవల కాలంలో గిరిజన ప్రాంతాల్లో టైఫాయిడ్, మలేరియా రోగాలు అధికంగా రావడం వల్ల చాలా మంది గిరిజనులు మణనించిన సందర్భాలు ఉన్నాయి ఇటు వంటి తరుణంలో ఈ సంస్థ చైర్మన్ ప్రసన్నకుమారి తనయొక్క ట్రస్టు ద్వారా టైఫాయిడ్ టీకా మందు భారత్ బయోటెక్ తో మాట్లాడి ఏజెన్సీ ప్రాంతంలో ప్రధానంగా టైఫాయిడ్, మలేరియా కేసులు నమోదు కావడం దాని బారినపడి చనిపోయిన వారు ఎందరో ఉన్నారు.కావున ఇటు వంటి మరణాలు పునరావృత్తం కాకుండా ఉండేందుకు నేను ఈ షెరీన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ ఫీజు 10 రూపాయలు, టీకా మందు 150 రూపాయలు మొత్తం ఖర్చు 160 రూపాయలు తో వేయడం జరుగుతుంది.ఈ టీకా బయటకొన్కకోవాంటే 1500 ఉంటుంది కానీ సంస్థ ఆధ్వర్యంలో ఒక 160 రూపాయలు ఖర్చు తో ఈ టీకా వేయడం జరుగుతుంది.ఈ టీకా 2 సంవత్సరాలు వయస్సు నుండి 79 వయసు ఉన్న స్త్రీ పురుషులు వారు వేసుకోవచ్చు.ఇటువంటి టీకా కార్యక్రమంలో స్థానిక ఆసుపత్రి సిబ్బందితో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జరుగుతుంది ఈ టీకా కోసం ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడు కోవాల్సిందిగా ఈ టీకా ఒకసారి వేసుకుంటే మూడు సంవత్సరాల వరకు టైఫాయిడ్ రోగం రాకుండా కాపాడుతుంది అని ఆమె అన్నారు. మా సిబ్బంది కూడా ప్రతి రెండు మండలాలకు ఒక సూపర్వైజర్ మండలానికి మండల కోఆర్డినేటర్ మండలంలో టీము ఈ విధముగా రెండు జిల్లాలు నాలుగు డివిజన్లో సెరీనా అల్లూరు ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ సంస్థలు విస్తరించి ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ తప్పకుండా ఈ యొక్క అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# స్నేహ బంధము ఎంత మధురం - అది చెదిరిపోదు కరిగిపోదు జీవితాంతం

**1981 - 82 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు**



**మునగపాక, డిసెంబర్ 7, మనసులో మాట..** మునగపాక జిల్లా పరిషత్ హై స్కూల్లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 1981, 82 సంవత్సరములో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వాడ్రాపల్లి శ్రీ దక్షిణ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నారు. అలాగే 43సంవత్సరాలుగా ఎక్కడో సుదూర ప్రాంతాల్లో ఉద్యోగ వ్యాపారాల రీత్యా స్థిరపడిన వారంతా ఒకచోట చేరి ఆత్మీయ సమావేశం చేసుకున్నారు. ఎక్కడెక్కడో ఉండి ఒక చోటికి చేరి ఒకరినొకరు పలకరించి పలకరించి పోయారు. ఆత్మీయ లింగణం చేసుకున్నారు. చిన్ననాటి చిలిపి శ్రేష్టలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఏరా పిల్లలు ఎలా ఉన్నారు, ఏమి చేస్తున్నారు. ఆరోగ్యం ఎలా ఉంది అని కుశల ప్రశ్నలతో ముచ్చటించుకున్నారు. విద్య నేర్పిన గురువులను ఆట పట్టించిన వైనాన్ని నెమరు వేసుకున్నారు. స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అంటూ పాటల పాడుకున్నారు. విద్య నేర్పిన పాఠశాలకు ఎంతో కొంత సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మనతో చదువుకున్న కుటుంబాల పిల్లలకు ఇబ్బందులు ఉంటే వారికి సాయం చేయాలని ఆకాంక్షించారు. 2027 నాటికి 45 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని మునగపాక జిల్లా పరిషత్ హై స్కూల్లో భారీ స్థాయిలో బ్యాచ్ వేడుకలు నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ వి మహేష్, ఎల్లపు గోవిందా, శరగడం జగ్గప్పారావు, పెంటకోట సూర్యనారాయణ, వెలగా కోటేశ్వరరావు, మల్ల రామ జగన్నాథం, జివి రామారావు, పీవీఎస్ఎస్ రాజు, దాడి శ్రీనివాసరావు, మద్దుల రాజబాబు, దొడ్డి వెంకట రామారావు, బొడ్డేడ భరణి, బుద్ధ విశ్వనాథం, పంతులు నాయుడు తదితరులు పాల్గొన్నారు

# యాదవ సంక్షేమ సంఘం కన్వీనర్ గా బోడి వెంకట్రావు నియామకం

**- వెంకటరావు నియామకం పట్ల పలువురి హర్షాతిరేఖాలు**



**అనకాపల్లి, డిసెంబర్ 7 (మనసులో మాట):** అనకాపల్లి నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం కన్వీనర్ గా బోడి వెంకటరావు ను నియమించడం జరిగింది. అనకాపల్లి పట్టణం గొల్లవీధి రామాలయ ప్రాంగణంలో ఆదివారం యాదవ సంక్షేమ సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా చిన్ని యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ప్రస్తుతం నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘ అధ్యక్షులుగా ఉన్న బోడి వెంకట్రావు పదవి కాలం పూర్తయినందున మరలా కార్యవర్గం ఏర్పాటు చేసేంతవరకు అనకాపల్లి నియోజకవర్గ కన్వీనర్ గా బోడి వెంకట్రావు పేరు ను అమోదిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సంఘ నూతన కన్వీనర్ గా బోడు వెంకటరావు నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ యాదవ సంఘం నాయకులు అయితా సన్యాసిరావు, బొట్టా ఆదినారాయణ, వొమ్మి సన్యాసిరావు, పట్టణ యాదవ్ సంఘం అధ్యక్షులు బర్నికాన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి గోవిందరాజు, పట్టణ ఉపాధ్యక్షుడు కోన దుర్గాప్రసాద్, పట్టణ సంఘం సీనియర్ నాయకులు సరిపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు రేఖా రమణమూర్తి, కోరాడ మహేష్, వార్డు మెంబర్ ఉసిరి నాగప్పారావు, పట్టణ సంఘం నాయకులు కిల్లాడి నూకరాజు, కోన నరసింహమూర్తి, బర్నికాన నూకరాజు, మొల్లి శ్రీనివాసరావు ,బోడి శేఖర్ , మొల్లి అప్పారావు, ఎస్ శ్రీనివాసరావు, కోన అప్పారావు ,ఈ. రాజేష్, పి నూకేష్ ,బి సూరిబాబు , బి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.




## సాగరం కాలనీలో డిగ్రీ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ కార్యక్రమం

**వి మాడుగుల డిసెంబరు 7 (మనసులో మాట)..** మండల కేంద్రమైన మాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సాగరం కాలనీలో జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరం ఈనెల 6 నుంచి 12వ తేదీ వరకు జరుగుతున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు ఆదివారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. సాగరం కాలనీ సచివాలయం పరిసరాలు రామాలయ ప్రాంగణం లో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం విద్యా ఉపాధి అవకాశాల్లో పెద్ద పీట వేస్తున్న సమాచార నైపుణ్యాలు సాఫ్ట్ స్కిల్స్ గురించి సీనియర్ కామర్స్ ఫ్యాకల్టీ కేపీ నాగేశ్వరరావు విద్యార్థులను స్థానిక యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం రామ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది.

## గ్రామ శాఖ అధ్యక్షుడు కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ఎస్. రాయవరం, డిశంబర్ 7,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం చిన్న గుమ్మాలూరు వైఎస్సార్సీపి గ్రామ శాఖ అధ్యక్షుడు మైలారు శ్రీనివాసరావును మజీ శాసన సభ్యుడు, వైఎస్సార్సీపి పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయ కర్త కంబాల జోగులు ఆదివారం పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకొని, తన స్వగృహంవద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనివాసరావు ను ఆయన పరామర్శించి యెగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్న గుమ్మాలూరు గ్రామంలో మెడికల్ కళాశాలలు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటిసంతకాలు సేకరణలో భాగంగా గ్రామస్తులు నుండి సంతకాలు సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమం లో పార్టీనాయకులు మధువర్మ, పినపోలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తంగేడులో సోషల్ ఆడిట్ గ్రామసభ



**కోటవురట్ల(మనసులో మాట) డిసెంబర్ 7 :** కోటవురట్ల మండలం తంగేడులో ఆదివారం సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ఏపీఓ నాగరాజు మాట్లాడుతూ 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు మండలంలో రూ.18 కోట్ల విలువైన పనులు జరిగినట్లు చెప్పారు. ఈ పనులకు సంబంధించి గ్రామాల్లో సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. చేసిన పనులను పరిశీలించి నివేదికలను రూపొందిస్తారన్నారు. ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు వారికి సహకరించాలన్నారు. నిర్వహించిన సోషల్ ఆడిట్ వివరాలను గ్రామసభల్లో వెల్లడిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఐదు గ్రామాల్లో సభలు నిర్వహించామన్నారు. వచ్చే ఏడాది చేపట్టాల్సిన పనులను గుర్తించి గ్రామసభలో ఆమోదం పొందడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను పూర్తి చేయాలన్నారు. అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. గృహాలు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు 90 రోజులు చొప్పున పని దినాలు కల్పించాలన్నారు.

## సొంత నిధులతో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం తొలగింపు

**- టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు**



**పాయకరావుపేట డిసెంబర్ 7 మనసులో మాట..** పాయకరావుపేట లింగాల కాలనీలో ఉన్న ఉన్నత పాఠశాల భవనం ఎన్నో ఏళ్లగా శిథిలావస్థ స్థితిలో ఉంది.పాములు సంచారంతో భయానకంగా,ప్రమాదకరంగా మారిన పాఠశాల భవనాన్ని టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు తన సొంత నిధులతో దగ్గరుండి పడగొట్టించి శుభ్రం చేయించారు.దీంతో ఆ ప్రాంతవాసులు ఎంతో సంతోషించి యాళ్ళ వరహాల బాబును ప్రశంసించి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత మంజూరు చేసిన నిధులతో త్వరలోనే నూతన పాఠశాల భవనం నిర్మించనున్నట్లు వరహాల బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీసం మహేష్,జూరెడ్డి ప్రసాద్,లెక్కల గోవిందు, ఆది రాజన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వాడ్రాపల్లి నుండి తిరుమల కు పాదయాత్రగా బయలుదేరిన వెంకన్న భక్తులు

**మునగపాక, డిసెంబర్ 7, మనసులో మాట..** మునగపాక మండలం వాడ్రాపల్లి నుండివెంకటేశ్వర స్వామి మాల వేసుకుని వాడ్రాపల్లి నుండి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి కొండపై వరకు పాదయాత్రతో భక్తులు బయలుదేరారు. స్వాములు పిల్లి సూర్యనారాయణ ఈ సంవత్సరంతో 11 సంవత్సరాలు పాదయాత్ర అలాగే మల్ల త్రినాధరావు ఈ సంవత్సరంతో ఆరు సంవత్సరాలు పాదయాత్ర అలాగే బుద్ధ సత్యనారాయణ, ఈ సంవత్సరముతో నాలుగు సంవత్సరాలు, అలాగే దాడి సన్యాసి నాయుడు ఈ సంవత్సరంతో మూడు సంవత్సరాలు, ఈ నలుగురు అలాగే అనకాపల్లి జిల్లా నుండి తిరుపతి సుమారుగా 15 మంది స్వాములు పాదయాత్రగా బయలుదేరుతునారు. వాడ్రాపల్లి నుండి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి కొండపై వరకు నడుచుకుంటూ వెళుతున్నారు ఈ యొక్క యాత్ర 26 నుండి 28 రోజులు సుమారుగా పడుతుంది భావిస్తున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాండ్రేగుల నూకరాజు గ్రామ సర్పంచ్, మల్ల వరహా నరసింగ రావు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి, కోయిలాడ దశావతారం, పెథకం శెట్టి రామ్ జోగినాయుడు, మల్ల శేషు, మల్ల కనుమ నాయుడు, సూరిశెట్టి శివాజీ, పథకం శెట్టి భాస్కరరావు, బుద్ధ శ్రీనివాసరావు,మల్ల బుజ్జి సూరప్పారావు, కాండ్రేగుల శ్రీనివాసరావు, మల్ల బుజ్జి గ్రామ పెద్దలు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ మద్భగవద్గీత కంఠస్థ పోటీలు విజేతలకు బహుమతుల ప్రధానం



**మునగపాక, డిసెంబర్ 7 (మనసులో మాట):** మునగపాక లోని శ్రీ విశాలాక్షి సమేత కాశీవిశ్వేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ భారత సంస్కృత విభాగం అధ్వర్యంలో శ్రీ మద్భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, భగవద్గీత పుస్తకాలు, బహుమతులను అనకాపల్లి రోటరీ క్లబ్ పూర్వపు అధ్యక్షులు, రిటైర్డ్ హెచ్ ఎం పెంటకోట జగన్నాధరావునాయుడు మాష్టారు ప్రధానం చేశారు. ఈ పోటీలకు తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మచార్య బి. నరసింహమూర్తి, విశాఖపట్నం పురాణ పండిట్ మురళీకృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు వై. దత్తాత్రేయ మాష్టారు, విహెచ్ పి మండల అధ్యక్షులు శరగడం పరదేశి నాయుడు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో భగవద్గీత పారాయణ వాఖ్యాత తేలి నూకరాజు, శరగడం రామసీత, సూజాతనగర్ గౌరీ సంఘ కార్దర్శి పి. జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం



**నర్సీపట్నం, డిసెంబర్ 7 (మనసులో మాట)..** నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో గ్రంధాలయాధికారి పి.దమయంతి ఆధ్వర్యంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధాలయాల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ నీతి కథలు, బాలసాహిత్యాలు, దేశనాయకుల చరిత్రలు, జనరల్ నాలెడ్జ్ కు సంబంధించిన ఎన్నో పుస్తకాలు ఉన్నాయని, వచ్చి వాటిని చదువుకొని మంచి జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పీ.ప్రభాకర్ ఈరోజు జాతీయ సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా వాటి ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. అంకెలతో బజ్ గేమ్ ఆడించి, పిల్లలు యొక్క జ్ఞాపకశక్తిని తెలుసుకున్నారు. అనంతరం పిల్లలకు పాఠశాలలో జరిగే అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని కోరారు.

## మెడికల్ కాలేజిలకు వ్యతిరేకంగా

# కోటి సంతకాల సేకరణ



**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 7..** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస రెడ్డి అధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం గాజువాక నియోజకవర్గం కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే చర్యలను తీవ్రంగా నిరసిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గాజువాక నియోజకవర్గంలో ప్రతి వార్డులో సంతకాల సేకరణ చేపట్టామని, ఈ నెల 10వ తేదీ ఉదయం 09:00 గంటలకు పాత గాజువాక జంక్షన్ నుండి బయలుదేరి జిల్లా పార్టీ కార్యాలయానికి వెళ్లి గాజువాక నియోజకవర్గంలో సేకరించిన సంతకాలను జిల్లా పార్టీ కార్యాలయంలో అందచేస్తాం అన్నారు. ఈ సమావేశంలో మొహమ్మద్ ఇమ్రాన్, గుడివాడ లతీష్, పల్లా చిన్నతల్లి, గొందేసి మహేశ్వర రెడ్డి, మార్టుపూడి పరదేశి, రాజాన వెంకటరావు, గౌస్, వాడపల్లి రామచంద్ర రాజు, గొందేసి వెంకటరమణ రెడ్డి, మద్ది అప్పలరాజు, ధర్మాల శ్రీను, మద్దాల అప్పారావు, పెదిరెడ్ల ఈశ్వరరావు, పల్లా సురేష్, సంద్రాన నూకరాజు, బోగాది సన్ని, కొణతాల రాము, భూపతిరాజు శ్రీనివాసరాజు, షౌకత్ అలీ, గొందేసి శ్రీనివాస రెడ్డి, మంత్రి శంకర్ నారాయణ, పూర్ణానంద శర్మ, చేగొండి శ్రీనివాస రావు, బొడ్డ గోవింద్, అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, జీలకర్ర నాగేంద్ర, కటికల కల్పన, కొయ్య భారతి, చిత్రాడ వెంకటరమణ, ఎన్నేటి రమణ, బోడి వెంకటేష్, పాల్గాట్ కృష్ణ, పేరం రామకృష్ణ రెడ్డి, రాజు, శిరీష, నమ్మి ప్రసాద్, రామ లక్ష్మి, ఒమ్మి ఈశ్వరి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులు

# విజయం సాధిస్తేనే అభివృద్ధి

### - రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం



**మునగపాక, డిసెంబర్ 7, మనసులో మాట..** గ్రామ తెలుగుదేశం పార్టీ సమీక్ష సమావేశం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాడి శివ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా స్టేట్ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం మాట్లాడుతూ రాష్ట్రం ఎప్పుడూ లేనివిధంగా అభివృద్ధి జరుగుతుందని, సంక్షేమ పథకాలు కూడా ఎప్పటికప్పుడు పేద బడుగు వర్గాలకు అందిస్తున్న కూటమి ప్రభుత్వం జనాల్లో దూసుకు వెళుతుందని, రాబోయే రోజులలో గ్రామాలు అభివృద్ధి జరగాలంటే గ్రామపంచాయతీలు ఎంపీపీలు జడ్పీ జడ్పీటీసీలు అధికారకంగా విజయం సాధిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని కార్యకర్తల సమావేశంలో భూషణం తెలిపారు .ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ విల్లూరి నర్సింగరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరిశెట్టి అప్పలనాయుడు, గ్రామ కమిటీ కోశాధికారి దాడి భీమ నాయుడు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బీల లక్ష్మణరావు,జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్ ఆడారి సూర్యచంద్రరావు, నియోజకవర్గం తెలుగు రైతు కార్యదర్శి ఆడారి లక్ష్మణరావు, మండల ఐటీడీపీ అధ్యక్షులు పెంట కోట శ్రీరాంమూర్తి, మండల సంస్కృతి విభాగం అధ్యక్షులు బి శెట్టి గోవిందరావు, మండల నాయకులు వేగి దేవత నాయుడు, గ్రామ కమిటీ నెంబరు సూరిశెట్టి శ్యాంభాస్కరరావు, మరియు సూరిశెట్టి నాగ దుర్గ నాయుడు పెన్నాడ నర్సింగరావు పాల్గొన్నారు.

# గాజువాక ఎల్.వి నగర్ లో కాపుల పిక్నిక్

### - అతిథి గా పాల్గొన్న కేఎన్ఆర్



**గాజువాక (మనసులో మాట)డిసెంబర్ 7..** గాజువాక 70వ వార్డు ఎల్.వి నగర్ లో కాపు తెలగ బలిజల పిక్నిక్ వనసమారాధన కార్యక్రమం ఘణంగా జరిగింది. అతిథిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ మరియు గాజువాక ఇంచార్జ్ డా.కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఒకరికొకరు సహాయం చేసుకుంటూ అందరూ కలసి మెలిసి ఉండాలని కోరారు. నిర్వాహకులు సతీష్ మాట్లాడుతూ అందరూ కుటుంబ సమేతంగా పాల్గొని ఆటపాటలతో సంతోషంగా గడిపారని తెలిపారు. అనంతరం అందరూ కలిసి వనభోజనాలు చేసారు. కేఎన్ఆర్ ని సాలువాతో ఘణంగా సత్కరించి మొక్కని అందజేశారు. కార్యక్రమంలో కాపు సంఘం నాయకుడు సిరసపల్లి నరసింగరావు, అప్పారావు, శ్రీను,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి నుంచి తిరుమలకు

# 11 మంది గోవింద స్వాముల పాదయాత్ర

- రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్ చే జెండా ఊపి యాత్ర ప్రారంభం
- పాదయాత్ర చేస్తున్న గోవింద స్వామిలకు జబర్దస్త్ సత్తిపండు శుభాకాంక్షలు
- రాష్ట్ర అర్చక ఎగ్జామినర్ రేజేటీ రామాచార్యులు, వేదపండితులు కన్నబాబు,చక్రవర్తి, మారుతి లచే గోవింద స్వామిలకు శుభాశీస్సులు






**అనకాపల్లి, డిసెంబర్ 7 (మనసు లో మాట):** అనకాపల్లి గవరపాలెం పొలిమేరవీధి లోని గోవింద దాసుడు దాడి నాయుడు స్వగృహం నుంచి తిరుమలకు ఆదివారం పదకొండు మంది గోవింద స్వాములు పాదయాత్ర గా బయలుదేరారు. ముందుగా టిడిపి రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్ జెండా ఊపి ఈ పాదయాత్ర ను లాంచనంగా ప్రారంబించారు. అంతకుముందు వేదపండితులచే పూజా కార్యక్రమాలు జరిపి పాదయాత్ర కు బయలు దేరడం జరిగింది. గవరపాలెం గౌరీపరమేశ్వరు లను, అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ని, గాంధీనగరం లోని వెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో నిర్వహిస్తున్న శత చండీయాగం వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. అక్కడ రాష్ట్ర అర్చక ఎగ్జామినర్ రేజేటి రామాచార్యులు, వేదపండితులు చక్రవర్తి, కన్నబాబు, మారుతీ లచే గోవింద స్వాములు శుభాశ్శిస్సులు అందుకోవడం జరిగింది. అలాగే జబర్దస్త్ సత్తిపండు శుభాకాంక్షలు అందించారు. కాగా అనకాపల్లి నుంచి పాదయాత్ర గా బయలుదేరిన వారిలో దాడి నాయుడు, యల్లపు వెంకట రమణాజీ, చింతల హేమంత్, వడిసిల నవీన్, దాడి కార్తీక్, వేగి కోటేశ్వరరావు, వేగి సూర్యరావు, భీశెట్టి జగదీష్, పిల్లి సూర్యనారాయణ, బుద్ధ సత్యనారాయణ, మళ్ళ త్రినాధరావు, ఉన్నారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ పాదయాత్ర చేయడం అదృష్టమన్నారు.శ్రీ వేంకటేశ్వరుని ఆశీస్సులు వీరందరికి ఉండాలని అకాంక్షించారు. రామాచార్యులు మాట్లాడుతూ పాదయాత్ర చేస్తున్న గోవింద స్వామి లకు ఆ చండీ మాత అనుగ్రహం కలగాలని యాత్ర విజయవంతం కావాలని అన్నారు.

జబర్దస్త్ సత్తిపండు మాట్లాడుతూ గతంలోనూ వీరి పాదయాత్రకు నా వంతు సహకారం అందించానన్నారు. అదే విధంగా ఈసారి కూడా నా అదృష్టంగా భావించి నా సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుందన్నారు.

ఈ పాదయాత్ర చేస్తున్న వారిలో వయోవృద్దులు పిల్లి సూర్యనారాయణ, ఆరుసార్లు పాదయాత్ర చేసిన మల్ల త్రినాదరావు , బుద్ధ సత్యనారాయణ ఉండడం విశేషం. పాదయాత్ర చేస్తున్న గోవింద స్వాము లకు దారి పొడుగునా అపూర్వ స్వాగతం లభిస్తుంది.



# ఘనంగా అన్న సమరాధన

**చీడికాడ, డిసెంబర్ 7, (మనసులో మాట)..** మండలంలో అప్పలరాజు పురం శ్రీ లలితాదేవి ఆలయం మెట్ట మీద భారీ అన్నసమరాధన కార్యక్రమం జరిగింది ఈ అన్న సమారాధన గ్రామాన చెందిన భవాని భక్తులు ఆధ్వర్యంలో జరిగింది ఎనసమరాగంలో గ్రామాల చెందిన ప్రజలు పాల్గొని ప్రసాదం స్వీకరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## గణపర్తి శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని జయప్రదంగా నిర్వహించుకోవాలి

### ఉద్దేశ్యపూర్వకంగా ఎవరైనా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు ఎలమంచిలి సిఐ



**మునగపాక, డిసెంబర్ 7, మనసులో మాట..** యలమంచిలి గారి ఆధ్వర్యంలో గణపర్తి గ్రామస్థులతో గౌరీ పరమేశ్వర ఆలయ పండుగ నిర్వహణకు సంబంధించి ఒక సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో పండుగ ఏర్పాట్లకు సంబంధించి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఇచ్చిన ఆదేశాలను అన్ని గ్రామస్థులు కచ్చితంగా పాటించాలని సూచించడం జరిగింది. అలాగేఏర్పాటు చేసిన 24 మంది సభ్యుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పండుగను ఎటువంటి వివాదాలు లేకుండా శాంతియుతంగా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగాఎవరు ఉద్దేశపూర్వకంగా గొడవలకు ప్రయత్నించినా లేదా శాంతి భద్రతలకు భంగం కలిగించడానికి ప్రయత్నించినా, వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా హెచ్చరించడం జరిగింది.

### గాజువాకలో తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి మార్క్

## టిడిపి నుంచి వైసీపీలోకి చేరికలు



**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 7..** విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గం 73వ వార్డులో టిడిపికి షాక్ తగిలింది. వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత ఆధ్వర్యంలో వార్డు టిడిపి మాజీ అధ్యక్షులు గొలగాని రమణ ఆధ్వర్యంలో సుమారుగా 50 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. గాజువాక వైసీపీ పరిశీలకులు, తైనాల విజయ్ కుమార్, గాజువాక నియోజవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అవడంతో టిడిపి పార్టీ నుంచి వైసిపి పార్టీలోకి చేరుకులు మొదలయ్యాయని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని వారు కోరారు. పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాల వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 73వార్డ్ పరిశీలకులు మార్డుపూడి పరదేశి,73వ వార్డు వైసిపి అధ్యక్షులు సౌకత్ ఆలీ, పైడినాయుడు, జి. సత్యం రెడ్డి, రామకృష్ణ రాజు,బొట్ట సత్యనారాయణ,ఎం భగవాన్ వైసిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా సంఘం ఆధ్వర్యంలో

## తోట నగేష్, వీసం రామకృష్ణకు

# సత్కారం

**పాయకరావుపేట డిసెంబర్ 7 మనసులో మాట..** అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా సంఘం ఆధ్వర్యంలో శబరిమల పంపా వద్ద తెలుగు భక్తులందరికీ ఉచిత అల్పాహారం,బిక్ష ఏర్పాటు చేస్తున్నారు.ఈ సందర్భంగా గురు స్వామి చంటి స్వామి ఆధ్వర్యంలో నడుపుతున్న ఈ సంఘం వారు తోట నగేష్,వీసం రామకృష్ణను ఘనంగా సత్కరించారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణ
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు



# ఎమ్మెల్యేల పనితీరుపై సమీక్ష నిర్వహించిన చంద్రబాబు

**- 37 మంది తెదెపా ఎమ్మెల్యే ల పనితీరు మారాలని చంద్రబాబు హెచ్చరిక**

**- జగన్ విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్న చంద్రబాబు**



**అమలాపురం (మనసులోమాట) డిశంబరు 7:** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలలో మెజారిటీ సభ్యుల పనితీరు మెరుగుపడిందని, అయితే మరో 37 మంది పనితీరు మరింత మెరుగుపడాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సమీక్షలు, వన్ టూ వన్ భేటీల ద్వారా చాలామంది పనితీరులో మార్పు వచ్చిందని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఎమ్మెల్యే పనితీరుపై నాలుగైదు మార్గాల్లో కచ్చితమైన సర్వే నివేదికలను తెప్పించుకుంటున్నట్లు చంద్రబాబు గుర్తుచేశారు. ఈ నివేదికల ఆధారంగానే పనితీరును అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఇదే సమావేశంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ విషయాన్ని కొందరు నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ "నెలకోసారి వచ్చి విజ్ఞత కోల్పోయి మాట్లాడే వారి మాటలకు విలువ లేదని,అర్థం పర్థం లేని మాటల్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని వారే వారికి బుద్ధి చెబుతారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అనంతరం పార్టీ క్యాడర్ నిర్మాణంపై మాట్లాడుతూ.. ఎలాంటి పదవులు ఆశించకుండా బీజేపీ కోసం ఆర్ఎస్ఎస్ నిస్వార్థంగా పనిచేస్తోందని, అదే స్ఫూర్తితో టీడీపీ కార్యకర్తలను కూడా సైద్ధాంతికంగా బలోపేతం చేయాలని సూచించారు. అలాగే, విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు 'స్కూల్ ఇన్నోవేటివ్ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్' అనే కార్యక్రమాన్ని రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్ భాగస్వామ్యంతో చేపడదామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.



## వివిధ వర్గాలతో యర్రా వేణు

# ఆత్మీయ సమ్మేళనం..

**▸▸ త్వరలోనే ఒక ఫోరమ్ ఏర్పాటు చేస్తామని వెల్లడి**

**▸▸ నగర శాశ్వత అభివృద్ధిని కాంక్షిస్తున్నామని ప్రకటన**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** నగరంలోని వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు, మేధావులు, న్యాయవాదులు, వివిధ సంఘాల ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు, వర్తక, వ్యాపార ప్రముఖులు, చార్డెడ్ అక్కౌంటెంట్లతో స్థానిక జాంపేటలో ఉన్న పోలీసు కన్వెన్షన్ సెంటర్ లో ఆదివారం శాప్ మాజీ డైరెక్టర్, రాజమహేంద్రవరం నగర అభివృద్ధిని కాంక్షించే నాయకుడు యర్రా వేణుగోపాల రాయుడు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా వివిధ మతాల పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆకుల రాఘవరావు, కోడూరి శాంతారామ్, నల్లమిల్లి మధుసూధనరెడ్డి, హన్స్ రాజ్ జైన్, ఎస్ఎ కరీమ్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రారంభించారు. ముందుగా యర్రా వేణు ప్రారంభోపన్యాసం చేస్తూ మత, కుల రహితంగా అడుగు ముందుకు వేయాలని, నగర అభివృద్ధిని కాంక్షిస్తూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన కార్యాచరణ చేయడానికి ఒక వారధిగా పనిచేయాలనే సంకల్పంతో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విజ్ఞులైన వైద్యులు, న్యాయవాదులు, పుర ప్రముఖులు చాలామంది నగరంలో ఉన్నారని వారి ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులకు వారి జీవిత పాఠాల్ని బోధించాలని, సాంస్కృతిక రాజధానిగా ఉన్న నగరంలో వారసత్వ సంపద పెంపొందించేలా కృషిచేయడానికి ముందుకు వచ్చానని వివరించారు. త్వరలోనే ఒక ఫోరమ్ ను ఏర్పాటు చేసి ప్రతీ నెలా అందరితో సమావేశం నిర్వహించడం ద్వారా దీనికి ముందడుగు పడేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఈ సమావేశానికి ఎటువంటి రాజకీయ ప్రాధాన్యతా లేదని, రాజకీయాల కంటే సమాజంలో పౌరులుగా తమ వంతు బాధ్యతను నేరవేర్చేందుకు, ప్రజల సమస్యల పరిష్కారానికి, అన్యాయానికి గురైన వారికి అండగా నిలిచేందుకు ఒక వారధిగా పనిచేస్తానని తెలిపారు. అందరూ సమాజం గురించి ఆలోచించాలని, జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు ముందుకు వచ్చినప్పుడే అందరికి సమన్యాయం అందుతుందన్నారు. సమస్యలు చెప్పుకునేందుకు ఒక వేదిక కావాలనే ఉద్దేశ్యంతోనే ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా అందర్నీ సమాయత్తం చేశానని తెలిపారు. 2025 ను మరి కొన్ని రోజుల్లో ముగించుకుని 2026 కొత్త సంవత్సరంలోని అడుగు పెడుతున్న సందర్భంగా మంచి సుహృదావాతావరణంలో వివిధ రంగాల ప్రముఖులతో జరిగిన ఈ సమావేశానికి అందరూ హాజరు కావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.





ఆయా వర్గాల ప్రముఖులు వారి అభిప్రాయాలను సభకు వెల్లడించారు. వీఎస్ఎస్ కృష?కుమార్, కే పార్థసారధి, భేరూలాల్ జైన్, రామినీడి మురళీమోహన్, తవ్వల వీరేంద్రనాథ్, రాహుల్, అల్లు బాబీ, మంతెన కేశవరాజు, నవాజ్ భాషా, రొబ్బి విజయశేఖర్, దేశిరెడ్డి బలరామనాయుడు మాట్లాడారు. యర్రా వేణు డైనమిక్ గా నాయకత్వంతో ఒక అడుగు ముందుకు వేశారని ఆయనకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆయన తీసుకునే ఎటువంటి నిర?యాలనైనా సమర్థిస్తూ ఆయన వెన్నంటి నడిచి చారిత్రాత్మక రాజమహేంద్రవరం నగరానికి తమ వంతు సేవలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటామని ప్రకటించారు. కళాకారులకు నిలయమైన నగరంలో ఆనం కళా కేంద్రాన్ని కళాకారులందరికీ అందుబాటులోకి తీసుకుని రావాలన్న ఆకాంక్ష ఎక్కువ మంది నుంచి వ్యక్తమైంది. అనంతరం అందరికీ ఆత్మీయ విందు ఇచ్చారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సింగంశెట్టి వీరభద్రరావు, రాజబాబు, ఆదిరెడ్డి శ్రీనివాస్, వాసిరెడ్డి బాబూరావు, డాక్టర్ పిల్లాడి పరమహంస, సుంకర రవికుమార్, చెన్నకోట ఉదయ భాస్కర్, డాక్టర్ వట్టి గంగాకిషోర్, అల్లూరి శేషునారాయణ, కందికొండ అప్పారావు, కెవైఎన్ భూలోక్, నండూరి సుబ్బారావు, ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం, ఖాదీ బండార్ రమేష్, బూసి వజ్రనాథ్, కాటం సునీల్ నయనల్, ఆకుల చక్రవర్తి, అయ్యల గోపి, గెద్దాడ హరిబాబు తదితరులు పాల్గొన్నారు. పీవీబీ సంజీవరావు సభా వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



## వైసీపీ కులాల మధ్య

# చిచ్చు పెడుతుంది

**- టీడీపీ అధికార ప్రతినిధి మహసేన రాజేష్**

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 7..** వైసీపీ పార్టీ కులాలు మధ్య చిచ్చు పెడుతుంది అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ అన్నారు. ఆదివారం సాయంత్రం కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విమానాలు ఆగి పోవడానికి మంత్రి లోకేష్ కారణమని వై ఎస్ ఆర్ పార్టీ నాయకులు ఆరోపణలు చేయడం లో నిజం లేదని చెప్పారు. రాష్ట్ర ఏం పీ లను కేంద్ర మంత్రులు చేసిన ఘనత లోకేష్ ది అని, కావాలంటే జగన్ ను కేంద్ర మంత్రి చేస్తారని వ్యంగంగా అన్నారు. ఇటీవల కాకినాడ జిల్లాలో జరిగిన పాఠశాలకు సంబందించిన గొడవలో కులాలు మధ్య చిచ్చు పెట్టేందుకు వై ఎస్ పార్టీ ప్రయంతించిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. విమానాలు ఆగిపోవడానికి లోకేష్ కారణమని చెప్పడం లో అర్థం లేదని చెప్పారు. ఇటువంటి వ్యంగ్య ఆరోపణలు మానుకోవాలన్నారు. అవసరం అయితే జగన్ మా దగ్గరకు వస్తె కేంద్ర మంత్రి పదవి ఇస్తామని చెప్పారు. ఈ సమావేశం లో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు కూడా పాల్గొన్నారు.

# పిల్లల అభిరుచిని గుర్తించి ప్రోత్సహించాలి

**గోదావరి బాలోత్సవం విజేతలకు బహుమతీ ప్రదానోత్సవ సభలో వక్తలు**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** పిల్లల్లో దాగియున్న సృజనాత్మక శక్తిని వెలికితీసి ప్రోత్సహిస్తే ఎన్నో అదుతేాలు ఆవిష్కృతమవుతాయని పలువురు ప్రముఖులు వెల్లడించారు. ఆదివారం నగరంలోని గోదావరి గట్టుపై ఉన్న ఛాంబర్ ఆఫ్ కామర్స్ కల్యాణ మండపంలోని ఉండవల్లి వెంకట సుబ్బారావు కళా వేదికపై గోదావరి బాలోత్సవం-3లో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతీ ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. గోదావరి బాలోత్సవం నవంబరు 29, 30 తేదీలలో స్థానిక ఎస్కేవీటీ డిగ్రీ కళాశాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు. రెండవ రోజు కార్యక్రమం ముగింపు సమయానికి పెద్ద ఎత్తున వర్షం కురవడంతో విజేతలకు బహుమతులు ప్రదానం చేయలేదు. దీంతో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు వివిధ పోటీలలో విజేతలకు న్యాయ నిరే?తలకు, గోదావరి బాలోత్సవం విజయవంతానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరినీ సత్కరించే కార్యక్రమం చేపట్టారు. సీనియర్ జర్నలిస్టు కృషకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సభలో గోదావరి బాలోత్సవం ఆర్గనైజింగ్ కార్యదర్శి టీ తులసి, డీఐ బీ దిలీప్ కుమార్, పట్నాయక్, సాయిబాబా, నవీన్, డాక్టర్ రమేష్, వినోద్, జీ సత్యనారాయణ తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. తొలుత కృష?కుమార్ మాట్లాడుతూ గోదావరి బాలోత్సవం నిర్వహణ మహా యజ్ఞమని, దాతల సహకారం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్ల ఈ బృహత్తర కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. అయితే ఇటువంటి భారీ కార్యక్రమాలు ఏటా చేయడానికి శాశ్వత నిధి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు తనవంతుగా రూ.1,116లు ప్రకటించారు. కృష?కుమార్ ప్రతిపాదనను కరతాళధ్వనుల రూపంలో తమ ఆమోదాన్ని తెలిపారు. డీఐ దిలీప్ కుమార్ మాట్లాడుతూ గోదావరి బాలోత్సవం నిర్వాహక టీమ్ ను, ముఖ్యంగా అన్నీ తానే అయి కార్యక్రమం విజయవంతం చేసిన తులసిని అభినందించారు. పిల్లలను కేవలం చదువుపైనే వత్తిడి చేయకుండా వారికి అభిరుచి గల రంగంలో శిక్షణ ఇస్తే మంచి ప్రతిభ కనబరుస్తారన్నారు. మొబైల్ ఫోన్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని సక్రమంగా వినియోగిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, అదే తప్పుడు విధానంలో వినియోగిస్తే భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. దేనినైనా ఉపయోగించుకునే తీరును బట్టి ఫలితాలు ఉంటాయన్నారు. ఇటీవల మైనర్ బాల బాలికలు పెడద్రోవ పడుతున్న తీరును ఉదహరిస్తూ ఇదంతా సామాజిక మాధ్యమాల ప్రభావం వల్లనే అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కల్యాణ్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి బాలోత్సవం విజయవంతం కావడం వెనుక తులసి కృషిని అభినందించారు. తమ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున విద్యా సంస్థలకు అందిస్తున్న సహాయ సహకారాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్స్, బీరువాలు తదితర విద్యా సామాగ్రిని అందజేస్తున్నట్టు తెలిపారు. తమ అసోసియేషన్ నుండి ఎప్పుడూ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. తులసి మాట్లాడుతూ బాలల్లో దాగియున్న సృజనాత్మక శక్తిని వెలికితీసి ప్రోత్సహించేందుకు గోదావరి బాలోత్సవం, అలాగే తరచూ పిల్లలకు అనేక పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గోదావరి బాలల కథల పోటీ నిర్వహిస్తే 200 కథలు వచ్చాయని, వాటిలో 80 కథలను ఎంపికచేసి 'గోదావరి బాలల కథల సంపుటి-2025' ప్రచురించినట్టు తెలిపారు. గోదావరి బాలోత్సవం మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని, రెండు రోజుల నిర్వహణకు రూ.15 లక్షలు వ్యయమవుతోందని తెలిపారు. దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తిరుమల విద్యా సంస్థల అధినేత తిరుమలరావు, సీసీసీ ఎండీ పంతం కొండలరావు.. ఇలా ప్రతీ ఒక్కరూ తమకు సహకరించారని తెలిపారు. అకడమిక్, కల్చరల్ విభాగాలలో 75 వివిధ రకాల పోటీలు జూనియర్స్, సీనియర్స్ కు నిర్వహించామని తులసి వివరించారు. వంద మంది న్యాయ నిరే?తలుగా వ్యవహరించారని, మరో 200 మందికి పైగా వాలంటీర్లుగా సేవలందించారని వారందరి సహకారం వల్లనే గోదావరి బాలోత్సవం విజయవంతమయిందని చెప్పారు. కొందరి సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బాలోత్సవం నిర్వహణకు ప్రయత్నిస్తామని కృషకుమార్ తెలిపారు.



## మీ కోసం కాల్ సెంటర్

# 1100

## సేవలను వినియోగించుకోండి..

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

**కాకినాడ ( మనసులో మాట) డిసెంబర్ 7..** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం డిసెంబర్ 8 న యధావిధిగా జరుగుతుందని, ఈ కార్యక్రమంలో దాఖలైన అర్జీల పురోగతి, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమం డిసెంబర్ 8 , సోమవారం ఉదయం 10 గంటల నుంచి 01 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించ బడుతుందన్నారు. పీ జీ ఆర్ ఎస్ కి రాలేని అర్జీదారులు వారి యొక్క అర్జీలు వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. జిల్లా ప్రజలు పీజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కోరారు.

# ప్రజలకు మేలు చేకూరే కార్యక్రమాలే చేయాలి

**- సీతంపేటలో పేదలకు ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేసిన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** ప్రజలకు మేలు చేకూర్చే కార్యక్రమాలు చేయటం వల్ల వారికి మనం ఎంతోకొంత సహకారం అందించినవారము అవుతామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. గత అక్టోబరు 26న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పుట్టిన రోజును పురస్కరించుకుని 40వ డివిజన్ తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ కొల్లి నాని ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఆ సమయంలో కంటి పరీక్షలు చేయించుకోగా 136 మందికి కళ్ల జోళ్లు అవసరం అని వైద్యులు గుర్తించారు. వారందరికీ ఆదివారం సీతంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద కొల్లి నాని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఆ 136 మందికి ఉచితంగా కళ్లజోళ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ తన పుట్టిన రోజును పురస్కరించుకుని ఎలాంటి ఆర్భాటాలకు వెళ్లకుండా పేదలకు ఉపయోగపడేలా వైద్య శిబిరం నిర్వహించిన కొల్లి నానినీ అతని మిత్ర బృందాన్ని అభినందించారు. తన ఆలోచనలకు అనుగుణంగా నగరంలోని యువత అంతా పని చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కాగా సీతంపేట ప్రాంత ప్రజలంతా ఎప్పుడూ తమకు అభిమానంగానే ఉంటారని అన్నారు. ఈ ప్రాంతంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు చాలా ఉన్నాయని, ఒక్కొక్కటీ పరిష్కరిస్తున్నామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అది తనకు వచ్చిన సమస్యగానే భావించి ఆ సమస్య తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల్లో ఒక్కడిగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ ఇన్‌ఛార్జి బుడ్డిగ రవి, నాయకులు తవ్వా రాజా, కరగాని వేణు, మళ్ల వెంకటరాజు, చాపల చిన్నరాజు, సమ్మంగి దుర్గా ప్రసాద్, సింహా హరి, సింహా రమణ, శెట్టి సతీష్ పాల్గొన్నారు.

# అనపర్తిలో అటల్ జీ కరాటే టోర్నమెంటు

**- ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి**




**అనపర్తి(మనసులోమాట) డిసెంబర్ 7:** అనపర్తి టిటిడి కళ్యాణ మండపం నందు జపాన్ షూటోకాన్ కరాటే - దూ కన్విన్ జుకు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, అటల్ జీ కరాటే టోర్నమెంట్ ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. విశేష సంఖ్యలో విద్యార్థులు ఈ టోర్నమెంటులో పాల్గొనడానికి తరలి రావడం జరిగింది. పాల్గొన్న విద్యార్థులకు ఆశీస్సులు అందజేసిన నల్లమిల్లి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం కోసం కృషి చేసిన నాయకులకు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగైదు మాసాల నుండి కష్టపడి ఈ టోర్నమెంటు నిర్వాహణకు కృషి చేసిన నిర్వాహులకు అభినందనలు తెలిపారు, అనుకున్న సంఖ్య కంటే రెట్టింపు సంఖ్యలో విద్యార్థులు ఈ టోర్నమెంటులో పాల్గొనడానికి రావడం వారి కృషికి నిదర్శనం, ఆర్థికంగా ఈ కార్యక్రమానికి తోడ్పాటునందించిన పెద్దలకు హృదయపూర్వక కృతజ్ఞతలని, ఈనెల 25 న భారతరత్న శ్రీ అటల్ బీహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా అంతకు ముందుగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని, ఈరోజు అనపర్తిలో నిర్వహించడం సంతోషదాయకం, ప్రతీ ఒక్కరికీ శారీరక, మానసిక ఆరోగ్యం ముఖ్యం. మారుతున్న పరిస్థితులలో విద్యార్థులు కూడా అనారోగ్యాల బారిన పడుతున్న పరిస్థితి వచ్చింది. ఇవన్నీ మానవ తప్పిదాలే. మన జీవన శైలిని మార్చుకోకపోవడం వలనే రోగాల బారిన పడుతున్నాం, రోగాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల అందరూ శారీరక ధారుడ్యాన్ని పెంచుకోవాలని, ఒక హెచ్చరిక జారీ చేసిందని, విద్యార్థి దశ నుండే శారీరక శ్రమ అవసరం అని అందుకోసం ప్రతీ తరగతిని ఒక వ్యాయామ పాఠశాల, క్రీడా పాఠశాలలా తీర్చిదిద్దాలని హెచ్చరించిందని తెలియజేశారు. అందుకోసమే ఈరోజు కేంద్రప్రభుత్వం ప్రతీ పాఠశాలలోను క్రీడామైదానం ఉండాలని, ఆదేశించి క్రీడా పరికరాలు తదితర క్రీడా అవసరాల కోసం నిధులను అందిస్తూ వస్తుందని, ఈరోజు మార్కుల ప్రాతిప్రతికగా తల్లిదండ్రులు విద్యార్థులను చదివిస్తున్నారు, వాటితోపాటు క్రీడలకు ప్రాధాన్యతనిచ్చేలా పిల్లల లైఫ్ స్టైల్ ని తీర్చిదిద్దాలి, రాష్ట్ర స్థాయిలో కరాటే టోర్నమెంటుని అనపర్తిలో నిర్వహించడానికి ముందుకొచ్చిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.



## పేదలకు అందుబాటులో జనరిక్ మందులు

**కాకినాడ( మనసులో మాట )డిసెంబర్ 7..** పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు జనరిక్ మందులు అందుబాటులో ఉన్నందున సద్వి నియోగపరుచుకోవాలని ఫార్మసిస్ట్ శ్రీవాణి పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. జనరిక్ మందులు బ్రాండెడ్ మందుల కన్నా చాలా చౌకగా లభిస్తాయన్నారు. నాణ్యతలో బ్రాండెడ్ మందులతో సమానం అన్నారు. అల్లోపతి మందుల దుకాణాల్లో లభ్యమయ్యే అన్ని రకాల మందులు లభిస్తాయన్నారు. మందు మోతాదులో ఎలాంటి తేడా ఉండదు కానీ ధరలలో మాత్రం భారీవ్యత్యాసం ఉంటుందన్నారు. చికిత్స తగ్గించే ఈ మందులను సద్వినియోగపరుచుకోవాలని శ్రీవాణి తెలిపారు .ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, పి. పార్థసారథి, రేలంగి బాపిరాజు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి సుభాష్ పర్యటన



**కాజులూరు (మనసులో మాట) డిసెంబర్ 7..** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నారని కోటిపల్లి డిసి దాట్ల విజయ గోపాలరాజు తెలిపారు. ఆదివారం మండలంలోని కోలంక గ్రామంలో దాట్ల విజయ గోపాల రాజు తన స్వగృహంలో ఒక ప్రకటనలో తెలుపుతూ మండలం లోని కోలంక గ్రామంలో తాగునీటి సరఫరా పైపులైను, స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా గ్రామ పంచాయతీలకు అందించిన ఐదు ట్రాక్టర్లను , 350 మీటర్ల సిమెంట్ రోడ్డును శంకుస్థాపన చేసేందుకు విచ్చేస్తున్నారని అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండలంలో సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు స్థానిక ప్రజలు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సి పి ఐ (ఎం ఎల) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా బుగత బంగార్రావు

### రాష్ట్ర కార్యదర్శి గా రెండోవ సారి పదవీ బాధ్యత



**ఏలేశ్వరం ( మనసులో మాట )డిసెంబర్ 7..** లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి గా బుగత బంగార్రావు డిసెంబర్ 6,7 తేదీ ల లో కడప జిల్లా లో జరిగిన సి పి ఐ( ఎం ల్) లిబరేషన్ రాష్ట్ర మహాసభ ల లో రాష్ట్ర కార్యదర్శి గా బుగత బంగారరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 39 మందితో కూడిన రాష్ట్ర కమిటీ సభ్యులు కార్యదర్శి గా బంగార్రావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వివిధ జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహించిన ప్రతినిధులు 39 మంది రాష్ట్ర కమిటీ సభ్యులను ఈ మహా సభ లో పాల్గొని బుగత బంగార్రావు రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నిక కావడం ఇది రెండోసారి. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా జాతీయ కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, పొలిట్ బ్యూరో సభ్యులు స్వదేశ్ భట్టాచార్య, శంకర్ పరిశీలకులు గా కేంద్ర కమిటీ సభ్యులు చంద్ర మోహన్ హాజరయ్యారు. మానుకొండ లచ్చుబాబు ని రాష్ట్ర కమిటీ సభ్యులు సి పి ఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ ఏకగ్రీవం ఎన్నుకుంది. ఈ సమావేశం లో అనేక అంశాలు సభ ముందుకి రాగ వాటిపై కూడా సుదీర్ఘముగా చర్చించి తీర్మానం చేసింది.

## హిందూ ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి





**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 7:** రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముమ్మిడివరం లో ఆదివారం జరిగిన హిందూ సమ్మేళనంలో శృంగవృక్షం పంచమ పీఠాధిపతి పూజ్య శ్రీ సాయి దత్త నాగానంద సరస్వతి స్వామిజీ పాల్గొని ప్రసంగించారు. హిందూ సమాజాన్ని సంఘటితం చేయవలసిన అవసరం ప్రతి హిందువుపై ఉందన్నారు. ధర్మాన్ని సత్యాన్ని ఆచరించాలన్నారు. మరో అతిధి ఆర్.ఎస్.ఎస్ స్టేట్ సెక్రటరీ అత్తిపట్ల వేణుగోపాల్ నాయుడు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ వ్యక్తి నిర్మాణం చేసి దేశానికి సేవ చేసే సంస్థ అని, పంచ పరివర్తన ద్వారా సమాజంలో అన్ని రకాల బేధ భావాలను రూపుమాపి సమరసతో కూడిన ఆచరణ, పర్యావరణ అనుకూలమైన జీవన విధానం, విలువలు పునాదిగా కలిగిన కుటుంబ వ్యవస్థ ,స్వదేశీ జీవనశైలి మరియు పౌరవిధులను ఆచరించే సమాజాన్ని నిర్మాణం చేయాలని సంకల్పం చేయటం మన కర్తవ్యం. శక్తివంతమైన ఆదర్శ హిందూ సమాజం నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. తాడి నరసింహారావు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో పెన్మత్స జగ్గప్పరాజు, దంగుడు బియ్యం శ్రీనివాసరావు, పెన్మత్స కృష్ణంరాజు, గొలకోటి వెంకట రెడ్డి, ఆదిరాజు సతీష్, పుల్లెల వెంకట నరసింహ శాస్త్రి , సన్నిధి రాజు వీరభద్ర శర్మ,ఎస్-ఎస్ఎఫ్ ముమ్మిడివరం ఖండ ధర్మ ప్రచారక్ బొంతు కనకారావు, ఏలూరి రాంబాబు, నంద్యాల నరసింహస్వామి, సలాది శ్రీనివాసరావు,తటవర్తి నాగరాజారావు,బొక్కా లక్ష్మీనారాయణ, కర్రి కృష్ణమూర్తి, కడలి వెంకటరమణ, కుడుపూడి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సహస్ర విద్యానికేతన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 10 తేదీన నవోదయ మోడల్ పరీక్ష



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 7..** శ్రీ సహస్ర విద్యానికేతన్ ఆధ్వర్యంలో నవోదయ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు డిసెంబర్ 10న తమ పాఠశాలలో ఎగ్జామ్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కె మణికంఠ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సహస్ర విద్యానికేతన్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కె మణికంఠ కుమార్ మాట్లాడుతూ జగ్గంపేట పరిసర ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట పరిసర ప్రాంతాలలో నవోదయ కోచింగ్ ఇస్తూ ప్రతి సంవత్సరం ర్యాంక్ సాధించడమే కాకుండా పరిసర ప్రాంతాలలో నవోదయ ఎగ్జామ్ కి ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు మోడల్ ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఈ మోడల్ నవోదయ పరీక్ష డిసెంబర్ 10న నిర్వహించ డం జరుగుతుందని కావున ఆసక్తి గా ఉన్నవారు మాకు మీ పేర్లు ఈనెంబర్లకు 80180 40190, 9347703254 తెలియజేయ వలసిందిగా కోరుచున్నామని, మరియు ఈ ఎగ్జామ్ కు ప్రిపేర్ అయ్యే విద్యార్థినీ విద్యార్థులకు తమ పాఠశాల నుండి ఫ్రీ ట్రాన్స్పోర్ట్ ఎలాంటి పరీక్ష రుసుము లేకుండా ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 14 నుంచి భవన నిర్మాణ కార్మికుల ప్రచార ఆందోళన

### 15న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా ప్రదర్శనలు

### కాకినాడలో పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ సభలో ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు పిలుపు



**కాకినాడ (మనసులో మాట), డిసెంబరు 7:** భవన నిర్మాణ కార్మికుల ప్రచారాందోళనకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు కాకినాడ కచేరి పేటలో గల ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడిన బోర్డును చంద్రబాబు నాయుడు, జగన్ ప్రభుత్వాలు నీరు కార్చాయని, బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కోసం కాకుండా, ప్రభుత్వ అవసరాలకు వాడుకున్నారని విమర్శించారు. బోర్డు నిధులను బోర్డులకు జమ చేయాలని సుప్రీంకోర్టు తీర్పులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వాలకు దున్నపోతు మీద వర్షం కురిసిన చందంగా ఉందని విమర్శించారు. బోర్డులో ప్రభుత్వాలది ఒక్క రూపాయి లేదని, కార్మికుల సంక్షేమం కోసం వసూలు చేసిన సెస్ నిధులను ప్రభుత్వాలు వాడుకున్నాయని విమర్శించారు. బోర్డు నిధులను బోర్డుకి జమ చేయాలని, బోర్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ వంటి సౌకర్యాలు కూడా అదనంగా చేర్చాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఏపీ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం కార్మికుల సంక్షేమం కోసం, వారి హక్కుల కోసం డిసెంబర్ 1 నుండి 14వ తేదీ వరకు ప్రచార ఆందోళనకు పిలుపునిచ్చిందని, ఆ పిలుపును భవన నిర్మాణ కార్మికుల విజయవంతం చేయాలని, డిసెంబర్ 15వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగు దట్నాలో ప్రదర్శనలు కూడా విజయవంతం చేయాలని కార్మిక వర్గాన్ని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే భవిష్యత్తు పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు జి ఆదినారాయణమూర్తి, ఆర్ రఘువులు, జనుపల్లి సత్తిబాబు, శ్రీపాదం సత్తిబాబు, కృష్ణ, రాము, పులగల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోలంకలో భారీ అన్న సమారాధన

### - 3 వేల మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరణ



**కాజులూరు (మనసులో మాట) డిసెంబర్ 7..** మండలంలోని కోలంక గ్రామంలో భక్తి భావనకు అద్భుత ఉదాహరణగా నిలిచేలా హనుమద్ వ్రతం సందర్భాన్ని పురస్కరించుకుని విశిష్టమైన భారీ అన్న సమారాధన నిర్వహించారు. అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ పుణ్యకార్యంలో సుమారు 3000 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించడం జరిగింది ఉదయం నుంచే ఆంజనేయ స్వామి ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. వ్రత కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, హనుమద్భజనాలు భక్తిని మరింత పెంచాయి. అనంతరం భక్తులందరికీ ప్రేమపూర్వకంగా అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం నిర్వహించే హనుమద్ వ్రతం మా గ్రామ ఆధ్యాత్మిక జీవనానికి ఎంతో ముఖ్యమైనదని. ఈసారి అన్న సమారాధనలో పాల్గొన్న భక్తుల సంఖ్య ఎంతో ఎక్కువగా ఉండటం దేవుని అనుగ్రహమే" అని తెలిపారు. సేవకులు, యువకులు, మహిళా సంఘాలు అన్నసమారాధన ఏర్పాట్లలో పాల్గొని సేవభావాన్ని చాటుకున్నారు. శుభ్రమైన వంటలు, క్రమబద్ధంగా ప్రసాదం పంపిణీ, భక్తులకు తాగునీటి సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. కోలంక గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి, సేవ, సమన్వయానికి చిహ్నంగా నిలిచి గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. ఈ కార్యక్రమంలో బోండా గంగారావు బొండా వెంకన్న సహకార సంఘం అధ్యక్షుడు బొండా వెంకట నరసింహనాయుడు బూరెల పెదకాపు ఆవే కమిటీ సభ్యులు స్థానిక యువకులు అన్నప్రసాదంలో సేవలందించారు.

## భూపాలపట్నం హత్య కేసులో నిందుతులను అరెస్ట్ చేయాలి

### - దళిత సంఘాలు డిమాండ్



**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 7..** భూపాలపట్నం గ్రామంలో జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేయాలని దళిత సంఘాలు అన్నీ కిర్లంపూడి పోలీస్ స్టేషన్ లో తమ డిమాండ్లను డీఎస్పీ కి వివరించడం జరిగింది. దోషులను వెంటనే శిక్షించాలని వీరం రెడ్డి కాశి బాబుని ఏ.వన్ గా ఎఫ్ఐఆర్ లో నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రేపు సోమవారం 8వ తారీఖున జిల్లా ఎస్పీ ను అలాగే కలెక్టర్ ను కలుస్తామని హత్య జరిగిన అప్పారావు కుటుంబానికి తగిన న్యాయం చేయాలని డి.ఎస్.పి కి వివరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు భూపాలపట్నం గ్రామ ప్రజలు బాదిత కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు న్యాయం జరిగే వరకూ అప్పారావు డెడ్ బాడీని ఇంటికి తీసుకెళ్లడం జరగదని మీడియా పరంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు సిద్ధాంతుల కొండబాబు జై భీమ్రావు పార్టీ రాజకీయ వ్యవహారాల నాయకుడు ఏనుగుపల్లి కృష్ణ సిపిఎంఎల్ గుబ్బల ఆదినారాయణ దళిత బహుజన ఫ్రింట్ నేషనల్ కోఆర్డినేటర్ టి చెంగల్ రావు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జుత్తుక నాగేశ్వరరావు మాల మహానాడు రాష్ట్ర నాయకుడు బుంగ సతీష్, నూతన అన్నవరం కుమార్ అధిక సంఖ్యలో దళిత నాయకులు పాల్గొన్నారు.



## తెదేపా ఆధ్వర్యంలో నేత్ర పరీక్షా శిబిరం

**కాకినాడ(మనసులో మాట) డిసెంబరు 7:** కాకినాడ 36వ డివిజను పెగోడా స్కూలు ఆవరణలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నేత్ర పరీక్షా శిబిరం నిర్వహించారు. డివిజన్ ఇంచార్జి నంబూరి శ్రీనివాసరావు,తులసి దంపతులు సారధ్యంలో జరిగిన ఈ శిబిరాన్ని తెదేపా టీఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు గదుల సాయిబాబా ప్రారంభించారు. శ్రీ సూర్య ఐ కేర్ హాస్పిటల్ సీఈవో రామ్ ప్రకాష్,నేత్ర వైద్యులు, సిబ్బంది స్థానిక ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికిమందులు, కళ్ళజోళ్ళు ఉచితంగా అందించారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలు సూచించారు. ఈసందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. క్లిష్టమైన శస్త్రచికిత్సలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థికసాయం అందించేందుకు ఎమ్మెల్యే కొండబాబు సుముఖత వ్యక్తం చేసారని అన్నారు. సుమారు 350మంది నేత్ర పరీక్షలు చేయించుకోగా కూటమి నాయకులు పిల్లారిశెట్టి రాజేశ్వరి, సురేష్, కోలా యెల్లారావు, కొప్పనాతి నాగకుమారి, శివ పాల్గొన్నారు.

## శృంగరాయని పాలెం లో దుర్గమ్మ తల్లి 51 వ వార్షికోత్సవ సంబరాలు

### - పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్




**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 7..** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం శృంగరాయనిపాలెం గ్రామంలో వెలసినటువంటి కనకదుర్గ అమ్మవారి 51 వ వార్షికోత్సవ సంబరాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వేకువజామునుంచి అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీ కోఆర్డినేటర్ హరి అరినే రాజేష్,కుంచె రాజు,పుర్రె గంగా బాబు, కరణం పెద్దాకాపు,అలమల్ల నాగు, పుర్రె శ్రీను,మాదారపు వీరబాబు,తుమ్మల నాగమణి,కరణం దొరబాబు, సానాసీ రాజకుమార్,నకిరెడ్డి వీరేంద్ర, పెంటకోట పవన్ కళ్యాణ్, అడ్డూరి పద్మరాజు, గంధం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయ నర్సింగ్ హోమ్ అధినేత పుట్టినరోజు



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబర్ 7..** జగ్గంపేట జయ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ బచ్చు రమేష్ జన్మదిన వేడుకలు ఆయన సన్నిహితులు వెలిశెట్టి బుజ్జి, సీరపు బాలు రెడ్డి, బోండా రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయనను ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జగ్గంపేట ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా జగ్గంపేట పరిసర ప్రాంతాల ప్రజలకు తక్కువ ఖర్చుకు వైద్య సేవలు అందిస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషంట్లను జాయిన్ చేసుకుని అత్యవసర చికిత్స అందిస్తూ ఆయుష్ పోస్తున్న పేదోడి డాక్టర్ రమేష్ కు పుట్టినరోజు వేడుకలు నిర్వహించామని ఆయన మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిశెట్టి బుజ్జి, సీరపు బాలు రెడ్డి, బోండా రాజేష్,అంగజాల శ్రీను, సుంకర సతీష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జె.కొత్తూరు దుర్గమ్మ జాతరలో పాల్గొన్న జగ్గంపేట వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 7..** జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామంలో కనకదుర్గ అమ్మవారి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగాయి. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు ప్రసిద్ధి చెందారు. చాలా ఏళ్లుగా ఇక్కడ కనకదుర్గ అమ్మవారి జాతర మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. భక్తులు అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి ఉదయం నుండి క్యూ లైన్ లో వేచి దర్శనం చేసుకొన్నారు. ఈ సందర్భంగా అక్కడకు విచ్చేసిన జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, మాజీ మంత్రి మాజీ ఏం. పి తోట నరసింహం అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు నకిరెడ్డి ఆది విష్ణు చక్రవర్తి, కాకినాడ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ వరుపుల సూరిబాబు, నకిరెడ్డి ప్రసాద్,గొంతున వీరబాబు కొత్తూరు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## పిఠాపురం రాజా ఆస్తులను కాపాడుకోవాలి

**కాకినాడ (మనసులో మాట )డిసెంబర్ 7..** పిఠాపురం మహారాజా ఇచ్చిన ఆస్తులను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. ఆదివారం ఆనంద నిలయం కు చెందిన 19 ఎకరాలు ఆక్రమణ పై విలేకరుల సమావేశం నిర్వహించారు. 1000 కోట్ల ఆస్తినినీ ఆక్రమించేందుకు పలువురు ప్రయత్నిస్తున్నారని , వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఎవరు అయిన కొనేందుకు ముందుకు వస్తే వారు తీవ్ర ఇబ్బందులు పడతారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు హెచ్చరించారు. ఇప్పటికే 1000 గజాల స్థలాన్ని అక్రమిస్తే, దానిని బాధితులకు అందించామని గుర్తు చేశారు. కాకినాడ లో ఆక్రమణలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టి కీ తీసుకు వెళ్ళమని వివరించారు. ఈ సమావేశం లో టీ డీ పీ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, హాస్టల్, ఆర్ ఎం సీ అధికారులు పాల్గొన్నారు

## నేడు, రేపు నన్నయలో జాతీయ కార్యశాల

### - నేడు హాజరు కానున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో నేడు, రేపు (8, 9 తేదీల్లో) "భారతీయ భాషలలో ఏకరూప శాస్త్రీయ సాంకేతిక పదజాలం" అనే అంశంపై జాతీయ కార్యశాలను నిర్వహిస్తున్నామని, ఈ కార్యశాలకు ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరవుతారని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. ఆదివారం యూనివర్సిటీ జాతీయ కార్యశాలకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ భారతీయ భాషా సమితి మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ (న్యూ ఢిల్లీ) సహకారంతో ఈ నెల 8, 9 తేదీల్లో జాతీయ కార్యశాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిథిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు హాజరై జాతీయ కార్యశాలను ప్రారంభిస్తారని, ఆత్మీయ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడెమీ అధ్యక్షుడు ఆర్డీ విల్సన్, భారతీయ భాషా సమితి సీనియర్ ఎక్సపర్ట్ ఆచార్య ఆర్ఎస్ సర్రాజు, తానా సాహితీ వేదిక అధ్యక్షుడు డాక్టర్ తోటకూర ప్రసాద్, భారతీయ భాషా సమితి అకడమిక్స్ కోఆర్డినేటర్ డాక్టర్ కే గిరిధరరావు, దేశ నలుమూలల నుండి తెలుగు, హిందీ, సంస్కృత భాషల ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. భారతీయ భాషలలో ఏకరూప శాస్త్రీయ సాంకేతిక పదజాలం పై మరింత అవగాహన పెంచుకునేందుకు ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలల తెలుగు, హిందీ, సంస్కృతం అధ్యాపకులు, పాఠ్యపుస్తకాలు రచించిన విద్యా వేత్తలు, భాషాభిమానులు ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని సూచించారు. కార్యశాల కోఆర్డినేటర్ గా తెలుగు శాఖ కోర్సు కోఆర్డినేటర్ గా డాక్టర్ తలారి వాసు, ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ గా డాక్టర్ కేవీఎన్డీ వరప్రసాద్, డాక్టర్ పీ రాజశేఖర్, డాక్టర్ ఎస్వీఎస్ నారాయణ, డాక్టర్ ఎం రమేష్, పీఆర్ఓ ఆనంద్ వ్యవహరిస్తున్నారని తెలియజేశారు.

## ఇరిగేషన్ ఏఈ అనూషపై చర్య తీసుకోవాలి

### తాళ్ళరేవు సొసైటీ అధ్యక్షుడు వీర డిమాండ్



**తాళ్ళరేవు (మనసులో మాట), డిసెంబరు 7:** మండల ఇరిగేషన్ ఏఈ అనూషపై చర్య తీసుకోవాలని తాళ్ళరేవు సొసైటీ అధ్యక్షులు విల్ల వీర ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన తాళ్ళరేవులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మల్లవరం ప్రధాన పంట కాలవ నుంచి నీలపల్లి పంట కాలువపై క్రాస్ రెగ్యులేటర్ నిర్మాణానికి సంబంధించి ఏఈ అనూష ఏకపక్షంగా తీర్మానం చేశారని, కనీసం ఆమెకు నీటి సంఘం అధ్యక్షుడు పేరు కూడా తెలియదా అని ఓప్రశ్నించారు. తీర్మానంలో నీలపల్లి నీటి సంఘం అధ్యక్షుడు ధూళిపూడి గోవిందరావుకు బదులుగా శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగినట్లుగా తీర్మానంలో నమోదు చేశారన్నారు. రైతులు, రైతు సంఘం నాయకులు, నీటి సంఘం డైరెక్టర్లు సంతకాలు లేకుండా ఏకపక్షంగా చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంట కాలువ పరిధిలోని ఎగువ దిగువ రైతులతో సమావేశం ఏర్పాటు చేసి అందరి సూచనల మేరకు క్రాస్ రెగ్యులేటర్ నిర్మించాలని కోరారు. ఇలా ఉండగా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ప్రవర్తించిన ఇరిగేషన్ ఏఈ అనూషపై చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వీర ఆదినారాయణ తెలిపారు.

# వెచ్చని నేస్తాలు.. ఉన్ని వస్త్రాలు

### చలి తీవ్రత తో పెరిగిన వ్యాపారం - ఊపందుకున్న ఉన్ని వస్త్రాలు వ్యాపారం



**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 7:** చలి పెరుగుతున్న నేపథ్యంలో దాని నుంచి రక్షణకల్పించేవి ఉన్ని దుస్తులే. శరీరాన్ని చలినుంచి కాపాడే ఈ దుస్తులు ఇప్పుడు కేవలం అవసరమే కాక ఫ్యాషన్‌గా కూడా మారాయి. రగ్గులు, స్వెటర్లు, జాకెట్లు, శాలువాలు ప్రతీ ఇంటిలో ఇప్పుడు తప్పనిసరైపోయాయి. జోగిపేట, ముమ్మిడివరం, అమలాపురం, మురముళ్ల ప్రాంతాల్లో ఇప్పటికే రోడ్ల పక్కన చిన్నచిన్న దుకాణాలు, తాత్కాలిక స్టాళ్లు వెలిశాయి. అక్కడ చలిని తరిమే ఉన్ని దుస్తులతోపాటు పిల్లల కోసం ఆకర్షణీయమైన డిజైన్ల స్వెటర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. చైనీస్, కశ్మీరీ, లడఖ్ ఉలెన్ దుస్తులు కూడా ఈసారి మంచి డిమాండ్ పొందుతున్నాయి. ప్రతీ ఏటా నవంబర్ తొలివారం నుండి అమ్మకాలు ఊపందుకుంటాయి. రాత్రిళ్లు చల్లగా మారగానే జనాలు పెద్దఎత్తున కొనుగోళ్లు చేస్తారు. రంగు, డిజైన్, నాణ్యతలతో కొత్త మోడళ్లు మార్కెట్లో వస్తున్నాయి. ప్రజలు కూడా చలిని తట్టుకునేందుకు రగ్గులు, రగ్గు స్వెటర్లు, మఫ్లర్లు, శాలువాలు, మంకీ క్యాప్‌లు కొనుగోలు చేస్తుంటారు. ఇక్కడి ప్రజల అవసరాలను గుర్తించి రాజస్థాన్, మధ్యప్రదేశ్ వాసులు ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టణాల్లో రోడ్డుకిరువైపులా షెడ్లు వేసి విక్రయిస్తున్నారు. రెడీమేడ్ షాపింగ్‌మాల్‌లో స్వెటర్లు లభిస్తున్నా పేద, మధ్య తరగతికి చెందిన ప్రజలు రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసిన షాపుల్లోనే కొనుగోలు చేస్తున్నారు.

**గ్రామీణ ఉపాధికి కూడా ఊతం:** చలి దుస్తుల తయారీలో చాలామంది మహిళలు కూడా భాగస్వాములవుతున్నారు. చేతిపని ద్వారా నూలు నేసి తయారు చేసే ఉన్ని దుస్తులు మంచి ఆదాయ వనరుగా మారాయి. కొన్ని చోట్ల గ్రామీణ మహిళల స్వయం సహాయక సంఘాలు కూడా ఇప్పుడు ఈ రంగంలో చురుగ్గా ఉన్నాయి.

**ఎక్కువ రోజులు ఉండాలంటే:** ఉన్ని దుస్తులు ఉతికేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. వాషింగ్ మెషీన్ లో వేయకూడదు. రెండు రోజులకోసారి చేతితో ఉతక డం మేలు. మరకలు పడ్డప్పుడు డ్రైక్లీనింగ్ చేయించుకోవాలి. ఉన్ని వస్త్రాలను తీగలపై ఆరేయకూడదు. అలా చేస్తే అవి సాగిపోయే అవకాశం ఉంది. ఎక్కువ ఎండ తగలకుండా చూడాలి.

## చాగంటి వారి మాట - భక్తులు ఆలయాల బాట



**ఐ. పోలవరం మండలం ( మనసులో మాట) డిసెంబర్ 7..** పురాణ ఇతిహాసాలలో దైవారాధన నుండి బాధలు తొలిగించి మానవుడు సుఖపడే మార్గాలు చాలా ఉన్నాయి. వ్రతాలు, పూజలు, హోమాలు, యజ్ఞ యాగాదులు, అభిషేకాల ద్వారా వారివారి పాపకర్మల నుండి విముక్తి పొందుతూ వస్తున్నారు. వాటి మార్గాలను సూచించే మహానుభావుల వాక్కులు భక్తులను ఎంతగానో ప్రభావితం చేస్తున్నాయి. సోషల్ మీడియా ప్రభావం వల్ల ఎన్నో తెలియని విషయాలు విపరీతంగా ప్రచారం కావడం ఈ మధ్య కాలంలో విపరీతంగా పెరిగింది. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు వంటి మహానుభావుల మాటలు ఇటీవల సోషల్ మీడిలో విపరీతంగా వైరల్ అవ్వడంతో భక్తులు ఆదివారం ఆలయాలకు క్యూ కట్టారు. మార్గశిర మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున పరమేశ్వరుని అభిషేకం జరిపితే సమస్త పాపోప శాంతి కలుగుతుందని చెప్పడంతో మురమళ్ల నిత్య కల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుండే ఆలయానికి విచ్చేసి స్వామి వారి నిజ రూప లింగానికి పంచామృతాభిషేకం జరిపించుకొన్నారు. ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ పేటేటి శ్యామల కుమార్ ప్రత్యేక దర్శనం అందించారు. చైర్మన్ దాట్ల రామకృష్ణ రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు..

## ఘనంగా శోభిత్ వర్మ శోభయమాన సత్కారాలు

### -చల్లగాలి శ్రీనివాస్ వర్మ చేతులమీదుగా సేవా పురస్కారాలు అందజేత



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** అలుపెరగని నిస్వార్థ కళాతపస్వి, బహుముఖ కళా ప్రపూర్ణ డాక్టర్ చల్లగాలి శ్రీనివాస్ వర్మ ప్రతినెలా అందజేస్తున్న కళా సేవ పురస్కారాలు ప్రదానోత్సవం స్థానిక జ్ఞాన సరస్వతి పీఠంలో వైభవంగా నిర్వహించారు. ఆరుగురు విశిష్ట వ్యక్తులకు, ముగ్గురు కళాకారులకు, ముగ్గురు సంఘ సేవకులకు శోభిత్ వర్మ శోభయమైన సత్కారాలు నిర్వహించారు. ప్రముఖ ఇంద్రజాలకుడు వీవీ రమణ తన ఇంద్రజాల ప్రదర్శన ద్వారా ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. ప్రధానంగా మైండ్ మ్యాజిక్ ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆర్ఎంసీలో ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ మదర్సా అలీ చక్కటి పాటలతో ప్రేక్షకులని అలరించారు. అదే విధంగా డాక్టర్ బీ రమాదేవి తన కవితలతో చక్కటి ప్రసంగంతో కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన కమాండెంట్ ఎస్పీ కొండ నరసింహారావు మాట్లాడుతూ ఒక మెజీషియన్ అయిన వర్మ ఇతర మెజీషియన్లను తీసుకువచ్చి వారితో ప్రదర్శన చేయించి వారికి సన్మానం చేయటం మామూలు విషయం కాదన్నారు. శోభిత్ వర్మకు మ్యాజిక్ మీద ఉన్న మక్కువతోటి తన చిన్న తనంలోనే చక్కటి ప్రదర్శనలు చేసినందుకు గుర్తుగా తండ్రి, ప్రముఖ ఇంద్రజాలికుడు డాక్టర్ శ్రీనివాస్ వర్మ ప్రతి నెల ఒక మెజీషియన్ ని సన్మానించడం తన నిస్వార్థ సేవకు గొప్ప నిర్వచనం అన్నారు. డీఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ అంతరించి పోతున్న కళలకు జీవం పోసే మహోన్నతమైన కార్యక్రమాన్ని చేపట్టిన నిస్వార్థ కళాతపస్వి శ్రీనివాస్ వర్మ, కృష్ణమాచారికి ఇతర కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ నెల సన్మాన కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారుడు చెల్లూరి భాస్కరరావు, ప్రముఖ నక చిత్ర కళాకారులు పరసా రవి, బొబ్బిలికి చెందిన కానిస్టేబుల్ కొరిమి కృష్ణమూర్తి, ప్రముఖ ఇంద్రజాలకులు బీవీ రమణ, రాజమహేంద్రవరం మున్సిపల్ ఈఈ మదర్సా అలీ, భమిడిపాటి రాధాకృష్ణ పలు రకాల పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భగీరథ రాజు, డాక్టర్ బీహెచ్ పీ రమాదేవి, సింహాద్రి కోటి లింగేశ్వరరావు, కృష్ణమాచారి ప్రసాద్, పట్నాయక్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ శత జయంతి సందర్భంగా హిందూ సమ్మేళనం





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** లాలా చెరువు హౌసింగ్ బోర్డు కాలనీలోని బస్టాండు సమీపంలో ఉన్న నిర్మల్ గ్రామ పురస్కార్ కళావేదిక వద్ద ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా హిందూ సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా తాళ్లూరు పీఠాధిపతి కోడూరు వెంకట సత్యనారాయణ ప్రసాద్ ఆచార్యులు విచ్చేశారు. ప్రధాన కర్తగా వోలేటి సత్యనారాయణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హిందూ సోదర సోదరీమణులు సుమారు 1000 మందికి పైగా పాల్గొన్నారు. గ్రామ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సహస క ృత్యాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సమ్మేళనంలో పీఠాధిపతి కోడూరు వెంకట సత్యనారాయణ ప్రసాద్ ఆచార్యులు అనుగ్రహ భాషణ చేశారు. భారత దేశం హిందూ ధర్మసూత్రాల ఆధారంగా నిలిచిన దేశమని, హిందువులందరూ ఐక్యతతో ఉండి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని ఆశీర్వచనాలు అందించారు. వోలేటి సత్యనారాయణ మాట్లాడుతూ భారతీయులు, ముఖ్యంగా హిందువులు రాబోయే కాలంలో కింది ఐదు విషయాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని ఆయన అభిలషించారు. కుటుంబ జీవన వ్యవస్థ - భారత సంస్కృతిలో అత్యంత శక్తివంతమైన మూలం. సామాజిక సమరసత ఏ కులం పెద్దది కాదు, చిన్నది కాదు, అందరం ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. పర్యావరణ పరిరక్షణ–చెట్టు, నీరు, నిప్పు, గాలి, ఆకాశం, భూమి వంటి ప్రక ృతి తత్త్వాలను పూజించే విలువలను కొనసాగించి రక్షించాలని పిలుపునిచ్చారు. పిల్లల సంస్కారవంతమైన పెంపకం, సరైన విలువలతో పిల్లలను తీర్చిదిద్దితే భారత్ పునరాయింపుగా విశ్వగురుగా నిలుస్తుందని వివేకానందులు చెప్పిన సందేశాన్ని గుర్తు చేశారు. హిందూ జీవన విధానాన్ని ఆచరణలో అమలు చేయడం, పూర్వీకుల మార్గదర్శకత్వాన్ని తిరిగి కొనసాగించాలని పిలుపునిచ్చారు. గ్రామ పెద్దలు మెట్ల ఏసు పాదం, బొర్రా వెంకటేశ్వరరావు, బుర్ర బాలు, మద్దుల వినోద్ కుమార్, గొంతి దుర్గాప్రసాద్, రాయుడు శ్రీనివాస్, బొమ్మల సతీష్, చిక్క మోహిని హిందూ సమ్మేళనానికి హాజరై కార్యక్రమాన్ని విజయం వైపు నడిపారు.



## యోగా వలన ఒత్తిడిని అధిగమించవచ్చు

### - యోగా గురువు శ్రీనివాస్

**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 7 :** చిన్నతనం నుండి చిన్న పిల్లలు యోగా చేయడం వలన ఒత్తిడిని అధిగమించి చదువుపై ఏకాగ్రతతో ఉన్నత స్థాయి చదువులకు వెళ్తారని యోగా గురువు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం లో మోటూరి భైరవ స్వామి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు యోగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి అధిక సంఖ్యలో పిల్లలు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు యోగా గురువు రాష్ట్రపతి అవార్డు గ్రహీత భైరవ స్వామి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన వారికి త్వరలో పంజాబ్ లో జరిగే నేషనల్ యోగ పోటీలకు అర్హత సాధిస్తారని అలాగే సెకండ్ థర్డ్ సాధించిన వారికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో డిసెంబరు 28న జరిగే జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని భైరవ స్వామి తెలిపారు.

## 13 ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై కేసులు




**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 7:** రహదారి భద్రతా నియమాలను ఉల్లంఘనను ఎట్టి పరిస్థితి లోనూ ఉపేక్షించేది లేదని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు హెచ్చరించారు. ముమ్మిడివరం మండలం అన్నంపల్లి టోల్ ప్లాజా, ఈతకోట టోల్ ప్లాజా వద్ద శనివారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. 13 ప్రైవేట్ బస్సు లపై కేసులు నమోదు చేసి రూ. 26,300 అపరాధ రుసుము విధించినట్టు శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా లో ప్రతీ వారం ప్రవైట్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు రవికుమార్, జ్యోతి సురేష్, ఒలేటి శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, షణ్ముఖ శ్రీనివాస్ పాల్గొన్నారు

## బాస్కెట్ బాల్ విశ్వ విద్యాలయం జట్టు ఎంపిక



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో బాస్కెట్ బాల్ (ఉమెన్) ఇంటర్ కాలేజియేట్ కమ్ యూనివర్సిటీ టీమ్ సెలక్షన్స్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ క్రీడాకారులు లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని, విద్యలోను క్రీడల్లోను రాణించాలన్నారు. క్రీడల ద్వారా ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ ఔనత్యాన్ని జాతీయ స్థాయిలో చాటిచెప్పే విధంగా కృషి చేయాలన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల నుండి ఎనిమిది టీమ్స్ ఈ పోటీలలో పాల్గొన్నారని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను యూనివర్సిటీ టీమ్ గా ఎంపిక చేశారని చెప్పారు. ఈ నెల 29 నుండి జనవరి 2 వరకు బెంగళూరులోని క్రిష్ట్ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ బాస్కెట్ బాల్ (ఉమెన్) పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు. బాస్కెట్ బాల్ (ఉమెన్) ఇంటర్ కాలేజియేట్ పోటీలలో మొదటి స్థానం సెయింట్ థెరిస్సా ఏలూరు, రెండవ స్థానం సీఆర్ఆర్ ఏలూరు, మూడవ స్థానం ఆదిత్య ఉమెన్స్ కాలేజ్ క్రీడాకారులు సాధించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎంవీవీఎస్ఎన్ మూర్తి, విశ్వ విద్యాలయ అధికారులు, అధ్యాపకులు, పీడీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**కొత్తపేట (మనసులో మాట) నవంబర్ 7..** ప్రజలకు అవసరమైన క్లిష్ట సమయంలో ప్రభుత్వం అండగా ఉండేలా కూటమి ప్రభుత్వం సీఎం సహాయనిధి పంపిణీని వేగవంతం చేసిందని కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఆదివారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ప్రగతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. కొత్తపేట నియోజకవర్గంలో వైద్యం నిమిత్తం దరఖాస్తు చేసిన ప్రతి అర్హుడికి సీఎం సహాయం నిధి చేరేలా కృషి చేస్తున్నాము అని ఎమ్మెల్యే తెలిపారు. అత్రేయపురం 8 చెక్కలు రూ, 4,51,762. రావులపాలెం 5 చెక్కులు రూ, 1,94,381. కొత్తపేట 13 చెక్కులు రూ, 5,23,164. ఆలమూరు 14 చెక్కులు రూ, 6,23,374. మొత్తం 40 చెక్కులు రూ,17,92,681 ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## నేడు యధావిధిగా ప్రజా సమస్యల
# పరిష్కార వేదిక
### - కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 7,** నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గోదావరి భవన్ లో యధావిధిగా ప్రజా సమ స్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ కార్యక్రమం జరగనుందని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెనల్ సిస్టం) కార్యక్రమం ద్వారా అర్జీదారులనుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. స్థానిక కలెక్టరేట్, డివిజన్, పురపాలక సంఘాలు మండల కేంద్రాల్లో సంబం ధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని జిల్లా కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేసి తెలుసుకో వచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## పిఠాపురం పట్టణ అదనపు ఎస్సైగా లోకేష్



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 7:** పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ అదనపు ఎస్సైగా డి, లోకేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. 2025 బ్యాచ్ కి చెందిన ఎస్ఐ లోకేష్ మొదటిగా కాకినాడ జిల్లాలోని ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ లో ట్రైన్ ఎస్సైగా విధులు నిర్వహించారు. ఆయన సామర్థ్యాన్ని గుర్తించిన జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తాజాగా ఆయనకు పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ అదనపు ఎస్సైగా బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై లోకేష్ పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని లోకేష్ పేర్కొన్నారు.

## రామచంద్రపురం దుర్గమ్మ జాతర లో
# తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబర్ 7..** కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో వెలసినటువంటి కనకదుర్గ అమ్మవారి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి జాతర సందర్భంగా ఆలయాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దారు, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి జాతర తో గ్రామముంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. అనంతరం దుర్గమ్మ ను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణ శేఖర్ రామచంద్రపురం గ్రామ జనసేన నాయకులు కార్యకర్తలు, ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటాం
### -పేద విద్యార్థులకు బీసీటీ తరపున ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** కష్టాలు... ఇబ్బందుల్లో ఉన్న పేద విద్యార్థులకు తాము తమ కూటమి ప్రభుత్వం అండగా ఉంటామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హామీ ఇచ్చారు. స్థానిక లింగంపేట వాంబే గృహాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి కే యశ్వంత్, 5వ తరగతి చదువుతున్న కే లహరి అనే పేద విద్యార్థులకు తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవాని ఛారిటబుల్ ట్రస్టు తరపున ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ పేదలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. పార్టీ తరపున సహకారం అందేలా చూస్తామన్నారు. కాగా తమ ట్రస్టు తరపున నిత్యం ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటున్నామన్నారు. పేద విద్యార్థులకు ఫీజు నిమిత్తం, అలాగే అనారోగ్యంతో బాధపడే పేదలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ఆరోగ్యకర సమాజం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సంకల్పమన్నారు. అందుకే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సంకల్పమన్నారు. అందుకే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో రాజమండ్రిలో సీఎం సహాయ నిధి నుంచి ఒక్కచెక్కు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలాల వారీగా జీఎస్డబ్ల్యూఎస్ సేవల సమగ్ర పర్యవేక్షణ
### కలెక్టరేట్ లో ఒక రోజు శిక్షణా కార్యక్రమం - జీఎస్డబ్ల్యూఎస్ అధికారి పీ వీణాదేవి





**రాజమహేద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జీఎస్ డబ్ల్యూఎస్ వ్యవస్థలో అందిస్తున్న పౌర సేవలపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా జీఎస్ డబ్ల్యూఎస్ అధికారి పీ వీణాదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రామ-వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు చేరవలసిన సేవల అమలుపై ప్రాథమిక అంశాలను విపులంగా తెలియజేశారు. డివిజన్ పరిధిలో కొవ్వూరు, లాలా చెరువులలో డివిజన్ స్థాయి కార్యాలయాలు ప్రారంభించడం జరిగిందన్నారు. విధులు, బాధ్యతలపై సిబ్బందికి సూచనలు చేస్తూ పారదర్శకత, సమర్థత పెంపుదల లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వీణాదేవి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జీఎస్ డబ్ల్యు ఎస్ కార్యకలాపాల పర్యవేక్షణ కోసం రూపొందించిన వివిధ డాష్‌బోర్డులు, ఆన్‌లైన్ సమీక్షా పద్ధతులపై కొండలరావు శిక్షణ ఇచ్చారు. ప్రజల అర్జీల స్వీకరణ నుంచి పరిష్కారం వరకు తీసుకోవలసిన చర్యలపై మార్గదర్శకాలు వివరించారు. పౌర సేవలన్నీ సమయానికి, నాణ్యతతో అందించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం 21 మండలాల్లో 512 సచివాలయాలు కార్యకలాపాలు కొనసాగిస్తు న్నాయని, 4,067 మంది సిబ్బంది ప్రజా సేవలందిం చడంలో భాగస్వామ్యమ వుతున్నారు. జిల్లాలో 6,54,119 కుటుంబాలు, మొత్తం 18,32,965 మంది జనాభాకు సేవలందించేందుకు రూపొందించిన ఆన్‌లైన్ వ్యవస్థలపై సమీక్షించారు. ప్రజల వినతులు, ధృవీకరణ పత్రాలు, సంక్షేమ పథకాల అనుసరణ తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. సచివాలయాల పనితీరు, ఉద్యోగులు, గృహాల వివరాల నివేదికలు, సచివాలయాల క్లస్టర్ అవలోకనం, హార్డ్‌వేర్ పంపిణీ, వినియోగం (వెబ్‌క్యామ్‌లు, హెడ్‌సెట్లు, ఎఫ్పీ స్కానర్లు, ఆధార్ కిట్లు), మరణ నమోదు ఆడిట్, అధిక భద్రత ఆధారిత సర్టిఫికెట్లు, ఈకేవైసీ, తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్, వాహన్ ఆధార్ సీడింగ్, "తల్లికి వందనం", ఆటో సేవలో చెల్లింపులు, వైఫల్య నివేదికలు, కౌశలం డేటా, వాట్సాప్ డోర్ టు డోర్ ప్రచారం, పాఠశాల తనిఖీ నివేదికలు, ఏపీ సేవా చెల్లింపులు, సిబ్బంది హాజరు వంటి అంశాలను మండలాల వారీగా సేవల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎస్ డబ్ల్యు ఎస్ ఇంచార్జి జిల్లా అధికారి పీ వీణాదేవి, కార్యాలయ సూపరింటెండెంట్ చిరంజీవి, జిల్లా కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, సహాయ కోఆర్డినేటర్ బాలకృష్ణ, ఏపీ ఆన్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ కొండలరావు, డివిజన్-మండల జీఎస్ డబ్ల్యు ఎస్ అధికారులు, ఫంక్షనల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సాంకేతిక సమస్యతో గోదావరి మధ్యలో ఆగిన పంటు
### -ఆందోళనలో పంటులో ఉన్న ప్రయాణికులు



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 7 :** సాంకేతిక సమస్యతో గోదావరి నది మధ్యలోనే సుమారు గంటసేపు ప్రయాణికులు, వాహనాలతో ఆగిపోయిన పంటు. ఆందోళనకు గురైన ప్రయాణికులు వివరాలు ఇలా ఉన్నాయి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలంలోని సఖినేటిపల్లి, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మధ్య ఉన్న రేవు నుంచి నిత్యం వేలాదిమంది పంటు పై రాకపోకలు సాగిస్తూఉంటారు. ఆదివారం ఉదయం నరసాపురం వైపు నుంచి సఖినేటిపల్లి రేవుకు వస్తున్న పంటు సాంకేతిక సమస్యలతో సుమారు గంటసేపు గోదావరి మధ్యలోనే ఆగిపోయింది. ఆ పంటులో 80 మంది ప్రయాణికులు ఉన్నారు. దీంతో పంటులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అందరూ ఆందోళన గురయ్యారు. పంటు నిర్వాహకులు వేరొక పంటును తీసుకువచ్చి దానికి తాడు కట్టి ఒడ్డుకి తీసుకువచ్చారు. గంట పాటు గోదావరి మధ్యలో ఉన్న పంటులో సుమారు 80 మంది వరకు ప్రయాణికులు ఉన్నారు. వీరంతా పంటు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కనీస ప్రమాణాలు కూడా పాటించకుండా గోదావరిలో పంటులను ఎలా నడుపుతున్నారని నిర్వాహకులపై మండి పడ్డారు. ఈఘటనపై కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని ప్రయాణికులు తెలిపారు.

# బ్రాహ్మణ సేవా ట్రస్టుచే ఉపకార వేతనాలు
### - 100 మందికి 5 లక్షల రూపాయలు అందజేత



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** తూర్పు గోదావరి జిల్లా బ్రాహ్మణ సేవా ట్రస్టు ద్వారా చదువులో రాణిస్తూ ఆర్థికంగా వెనుకబడి ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని ట్రస్టు కార్యవర్గ సభ్యులు వెల్లడించారు. స్థానిక మల్లిగ సత్రంలో 2024-25 సంవత్సరానికి గాను 100 మంది విద్యార్థినీ, విద్యార్థులకు 5 లక్షల రూపాయలను ఆదివారం స్కాలర్ షిప్పుల రూపంలో అందజేశారు. ట్రస్టు కార్యవర్గం దంతుర్తి ప్రసాద్, గాడేపల్లి సత్యనారాయణ మూర్తి, చీమలకొండ వీరప్రసాద్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోమూర్తుల నరసింహమూర్తి తదితరుల చేతుల మీదుగా ఈ ఉపకార వేతనాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో దంతుర్తి ప్రసాద్ మాట్లాడుతూ తన అన్న కుమారుడు దంతుర్తి వీరభద్రం అమెరికాలో ఉద్యోగం చేస్తూ తన మిత్ర బృందం సహకారంతో ప్రతీ ఏటా ఈ విధంగా స్కాలర్ షిప్పులు ఇచ్చేందుకు నిధులు సమకూర్చుతున్నట్టు తెలిపారు. ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం పొందిన విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడిన తరువాత ట్రస్టుకి సహాయం అందిస్తే దాని ద్వారా మరింత మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అదే స్ఫూర్తితో సామర్లకోటకు చెందిన విద్యార్థి ఇంజనీరింగ్ పూర్తి చేసి ఇన్ఫోసిస్ లో ఉద్యోగం సంపాదించుకుని ఈ ఏడాది ఇద్దరు విద్యార్థులకు వారి చేతుల మీదుగానే ఆర్థిక సాయం అందజేయడం అభినందనీయమన్నారు. బ్రాహ్మణత్వం, హిందుత్వం, సనాతన ధర్మాన్ని కాపాడుతూ బ్రాహ్మణులు ముందుకు సాగాలని, వివాహం, మత మార్పిడుల విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. బ్రాహ్మణ వ్యవస్థను ముందుకు నడిపించేందుకు అందరూ తగిన విధంగా కట్టుబాట్లు విధించుకోవాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన తేజోమూర్తుల మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ ద్వారా బ్రాహ్మణ కుటుంబాలకు విద్య, ఉపాధి, ఇళ్ల మరమ్మతులకు తక్కువ వడ్డీకే రుణాలు పొందే అవకాశం ఉందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 600 రూపాయలు కట్టి క్రెడిట్ సొసైటీలో శాశ్వత సభ్యత్వం చెల్లించి ఈ సదుపాయాలన్ని పొందవచ్చున్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన తేజోమూర్తుల నరసింహ మూర్తి, సామర్లకోట శ్రీ చాణుక్య కుమార భీమేశ్వర స్వామి ఆలయానికి డైరెక్టర్ గా నియమితులైన చీమలకొండ వీర ప్రసాద్ లకు చిరు సత్కారం చేశారు. కార్యక్రమంలో రేగడమిల్లి రామ్ దేవ్ శర్మ, జ్యోష్యభట్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.



## కష్టాల్లో ఉన్న వారికి
# అండగా ఉంటాం
### - పేద విద్యార్థులకు బీసీటీ తరపున ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** కష్టాలు... ఇబ్బందుల్లో ఉన్న పేద విద్యార్థులకు తాము తమ కూటమి ప్రభుత్వం అండగా ఉంటామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హామీ ఇచ్చారు. స్థానిక లింగంపేట వాంబే గృహాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి కే యశ్వంత్, 5వ తరగతి చదువుతున్న కే లహరి అనే పేద విద్యార్థులకు తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవాని ఛారిటబుల్ ట్రస్టు తరపున ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ పేదలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. పార్టీ తరపున సహకారం అందేలా చూస్తామన్నారు. కాగా తమ ట్రస్టు తరపున నిత్యం ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటున్నామన్నారు. పేద విద్యార్థులకు ఫీజు నిమిత్తం, అలాగే అనారోగ్యంతో బాధపడే పేదలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ఆరోగ్యకర సమాజం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సంకల్పమన్నారు. అందుకే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సంకల్పమన్నారు. అందుకే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో రాజమండ్రిలో సీఎం సహాయ నిధి నుంచి ఒక్కచెక్కు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఐటియు పోస్టర్ ఆవిష్కరణ



**యానాం (మనసులో మాట), డిసెంబరు 7:** సిఐటియు 18వ అఖిలభారత మహాసభల పోస్టర్ ను ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. స్థానిక టాక్సీ స్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత మహాసభలు ఈ నెల 31 నుండి 2026 జనవరి 4 వరకు 5 రోజులు పాటు విశాఖపట్నంలో జరుగుతాయన్నారు. ఈ మహాసభలు జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడు సాధించుకున్న కార్మికు చట్టాలను 29 చట్టాలు రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని కొత్త చట్టాల వల్ల కార్మికులు శ్రమను కార్పొరేట్లకు ధారా దత్తం చేయడానికి ఉపయోగపడుతుంది తప్ప కార్మిక వర్గానికి ప్రయోజనం లేదని విమర్శించారు. నాలుగు రోజులపాటు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు కార్మిక, కర్షక , రైతు, ప్రజలు పై పడుతున్న ప్రభావం విద్యార్థి, ఉద్యోగులు ప్రజాసమస్యలు పై చర్చించి భవిష్యత్ కార్యచరణ పోరాటాలకు నాంది పలుకుతారని అన్నారు .5వ రోజు లక్షలాది మందితో ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యానాం సిఐటియు కన్వీనర్ కుంచే సత్యనారాయణ, కో కన్వీనర్ టి శ్రీనివాసరావు, ప్రజా సంఘ నాయకులు ఎస్.కె బాబ్జి, రేవు విష్ణుమూర్తి, ఎలిపే వీరబాబు, కే. సురేంద్ర కుమార్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు బియ్యం, నిత్యవసరాలు పంపిణీ




**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 7:** పిఠాపురం పట్టణంలోని జగ్గయ్య చెరువు ప్రాంతంలో క్రైస్ట్ ఎవాంజికల్ లూథరన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పేదలకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. గుంటూరు కి చెందిన లూథరన్ బైబిల్ శిక్షణా కళాశాల పాస్టర్ బి సామ్యూల్ కుమార్ నేతృత్వంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో సుమారు వందమంది పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ పామాయిల్ అందించారు. ఈ కార్యక్రమానికి పిఠాపురం రాజా వారసులు రామరత్నరాజు, జనసేన నాయకుడు బాలిపల్లి రాంబాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పేదలను ఆదుకోవడం అభినందనీయమని రామరత్నరాజు తెలిపారు. క్రైస్ట్ ఇవాంజెలికల్ నోదరన్ మినిస్ట్రీస్ చేస్తున్న సేవలను బాలిపల్లి రాంబాబు అభినందించారు. భవిష్యత్తు అవసరాల మేరకు తమ ప్రోత్సాహం కూడా ఉంటుందని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండి ఉమామహేశ్వరి రవికుమార్ , లూథర్ అండ్ మినిస్ట్రీస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 9 నుంచి యానాం- దాక్షారామ రహదారి మళ్లింపు

**తాళ్ళరేవు (మనసులో మాట), డిసెంబర్ 7:** తాళ్ళరేవు మండల పరిధిలోని సుంకరపాలెం, కాజులూరు మండల పరిధిలోని కోలంక గ్రామాలలో నిర్మించనున్న రహదారుల పని నిమిత్తం ఈనెల తొమ్మిదో తేదీ నుంచి రహదారిని మళ్ళిస్తున్నట్లు రహదారులు భవనాల శాఖ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో యానాం వెళ్ళవలసిన ఆటోలు, బస్సులు, లారీలు, ఇతర భారీ వాహనములు ద్రాక్షరామం - కోటిపల్లి మీదుగా దారి మళ్ళించారు. దీంతో గోదావరి ఏటిగట్టు రహదారి మీదుగా వాహనాల రాకపోకలు జరుగునున్నాయి. పాదచారులు ప్రయాణికులు వాహన చోధకులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాల్సిందిగా అధికారులు కోరుతున్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 7:** పిఠాపురం పట్టణ , మండలాల పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నేడు (డిసెంబర్ 8వ తేదీ, సోమవారం) నిర్వహించబడుతుంది. పిఠాపురం మున్సిపల్ గెస్ట్ హౌస్ వద్ద ఉన్న పాడా కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని పాడా ఇంచార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. పిఠాపురం నియోజకవర్గానికి చెందిన డివిజనల్, మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని పీడీ ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి నేరుగా హాజరు కాలేకపోయిన అర్జీదారులు, వారి సమస్యలను ఆన్‌లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు. ఇందుకోసం Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి తమ అర్జీలను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పిల్లంకలో ఘనంగా ముగిసిన 33వ హనుమద్వ్రత మహోత్సవాలు

### ప్రసన్నాంజనేయ స్వామికి భక్తిశ్రద్ధలతో సహస్ర నిమ్మకాయల పూజ



**తాళ్ళరేవు (మనసులో మాట), డిసెంబరు 7:** మండల పరిధిలోని పిల్లంక గ్రామంలో 33వ హనుమద్వ్రత మహోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిసాయి. ఈ ఉత్సవాలలో భాగంగా చివరి రోజైనా ఆదివారం స్వామివారికి సహస్ర నిమ్మకాయలతో విశేష పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని గ్రామ పురవీధులలో మేళతాళాలు, డప్పుల వాయిద్యాలతో ఘనంగా ఊరేగించారు. మండా వెంకన్నబాబు పర్యవేక్షణలో ఐదు రోజులపాటు స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అఖిల్ విద్యార్థినికి కాంస్య పథకం



**ప్రత్తిపాడు,( మనసులోమాట) డిసెంబర్ 7..** రాష్ట్రస్థాయి నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రత్తిపాడు అఖిల్ స్కూల్ విద్యార్థిని కాంస్య పతకం సాధించింది. అనపర్తిలో జరిగిన రాష్ట్రస్థాయి నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో స్థానిక అఖిల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న దొడ్డి జోషిత విశేష ప్రతిభ సాధించి కాంస్య పథకం సాధించినట్లు అఖిల్ విద్యాసంస్థల అధినేత ఇనుకోటి గంగాధర్ తెలిపారు. కాంస్య పథకం సాధించిన జోషిత, శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ బుజ్జిలను అఖిల సంస్థ ల అధినేతలు గంగాధర్,సునీ తలు అభినందించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో అమ్మాయిలు విద్యుతో పోటు ఆత్మ రక్షణగా కరాటేను తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల్ విద్యాసంస్థ ఇంచార్జ్ నాగశ్రీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

**- బీసీ స్టడీ సర్కిల్ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణ - స్క్రీనింగ్ పరీక్షకు హాజరైన 126 మంది అభ్యర్థులు**

**- ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, స్టడీ సర్కిల్ డైరెక్టర్ శశాంక**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 7:** సివిల్స్ కోచింగ్ కోసం అభ్యర్థుల ఎంపికకు రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం ఏడు కేంద్రాల్లో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ తెలియజేశారు. అందులో భాగంగా రాజమహేంద్రవరం బీసీ స్టడీ సర్కిల్‌లో స్క్రీనింగ్ పరీక్ష విజయవంతంగా నిర్వహించినట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బీ శశాంక తెలియజేశారు. ఆదివారం ఉదయం ఆర్‌డీఓ ఆర్ కృష్ణ నాయక్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ప్రశ్నాపత్రాల సీల్ విప్పి స్క్రీనింగ్ పరీక్ష ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్స్ పరీక్షలకు సిద్ధం కావాలనుకునే అభ్యర్థులకు ప్రతిభ ఆధారంగా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపిక రిజర్వేషన్ నిష్పత్తి మేరకు బీసీ 66 శాతం ఎస్సీ 20 శాతం, ఎస్టీ 14 శాతం వాటాగా ఉంటుందని వివరించారు. ఎంపికైన వారికి నందమూరి తారక రామారావు జిల్లా, విజయవాడ గొల్లపూడి బీసీ భవన్‌లో ఉచిత శిక్షణ కల్పిస్తామని చెప్పారు. మొత్తం 143 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, అందులో 126 మంది హాజరు కాగా, 17 మంది గైర్హాజరు అయినట్లు వెల్లడించారు. బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కుమారి బీ శశాంక మాట్లాడుతూ ఉత్తమ బోధన , వసతి, భోజనం, అధ్యాయన సామగ్రితో కలిపి పూర్తి స్థాయిలో సివిల్ సర్వీస్ పోటీ పరీక్షలకు సిద్ధం చెయ్యడం కోసం రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ కేంద్రం గా ఉచిత కోచింగ్ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీడబ్ల్యూఓ కేవన్ జ్యోతి, ఏబీసీడబ్ల్యూఓలు ముత్యాల సుబ్బారావు, టీవీప్రసాద్, పీ రామకృష్ణ, కేవన్ దొర, టీ వెంకటేశ్వర్లు, ఏఎస్‌డబ్ల్యూఓ పీవీఎన్ సత్యనారాయణ, హెచ్‌డబ్ల్యూఓలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట పె'న్నిధి'



**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 7:** మాజీ శాసనసభ్యుడు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పిఠాపురం పట్టణంలో పర్యటించారు. ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. 2,50,000 రూపాయలు విలువైన నాలుగు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు పట్టణంలోని 15వ వార్డు ఏడు కాలువలు ప్రాంతానికి చెందిన కాకి దేవికి 26,218 రూపాయలు, మోహన్ నగర్ కు చెందిన పోలుపర్తి రాజేశ్వరి కి 29,300 రూపాయలు,23వ వార్డుకు చెందిన వియ్యపు సూర్యనారాయణకు 60,741 రూపాయలు, 8 వ వార్డుకు చెందిన కేదారి శెట్టి అమలావతి కి అత్యధికంగా 1,25,000 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందరరేగా వర్మ మాట్లాడుతూ ఈ ఆర్థిక సహాయం వారి వైద్య ఖర్చులకు ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తారని రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో వైద్య విధానంలో సమూల మార్పులకు కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు బొజ్జా సతీష్, కౌన్సిలర్లు పంపన బోయిన అన్నపూర?, రాయుడు శ్రీను, కోళ్ల బంగారు బాబు , అల్లవరపు నగేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి చిన్న, నాయకులు సోమ సత్యనారాయణ, కరుప్రోలు శ్రీను,మొల్లి నాగమరిడి రాజు, అందుగుల సత్తిబాబు , గొర్ల సత్తిబాబు,కూసి సత్తిబాబు, కేతారపు కృష, కరణం సాయిబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో అంగర కపిలేశ్వరపురం రోడ్డు

**- ఎన్ని ప్రభుత్వాలు మారినా గాలికి వదిలేస్తున్న మూడు కిలోమీటర్ల రోడ్డు మార్గం**



**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 7..** అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం అంగర, కపిలేశ్వరపురం రోడ్డు మార్గం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు తీవ్రంగా దెబ్బతింది . నిత్యం మండపేట వైపు అనేకమంది ప్రయాణికులు ఈ మార్గం గుండానే వెళ్తారు. అయితే అంగర పోలీస్ స్టేషన్ సమీపంలో కపిలేశ్వరపురం వైపు వెళ్లే రోడ్డు మార్గం పై ఏర్పడిన గుంటలు ప్రయాణికులను భయపెడుతున్నాయి. ప్రభుత్వాలు మారిన అంగర నుండి కపిలేశ్వరపురం వరకు మూడు కిలోమీటర్ల రోడ్డును గాలికి వదిలేస్తున్నారని ప్రజల నుండి విమర్శలు వస్తూన్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ మార్గం వెళ్తూ గోతులు కనపడక గోతుల్లో పడి ఆసుపత్రి పాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. దీనిపై వెంటనే సంభంధిత అర్ అండ్ బి అధికారులు, పాలకులు స్పందించి శాశ్వత ప్రాతిపదికన నూతన రోడ్డు నిర్మించాలని విద్యార్థులు, వ్యవసాయదారులు, వండలాది యాత్రికులుపరిసర గ్రామస్తులు కోరుతున్నారు.

# శ్రీ కనక దుర్గమ్మవారి జాతర మహోత్సవలో పాల్గొన్న కంబాల

**- జాతర మహోత్సవాలకు 10,116 రూపాయలు విరాళం**







**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 7 :** కోరుకొండ మండలం మదురుపూడి గ్రామంలో ఆదివారం ప్రారంభమైన శ్రీ కనక దుర్గమ్మవారి 36వ జాతర మహోత్సవాల్లో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత కమిటీ సభ్యులు, గ్రామస్తులు, గజా మాలతో సత్కరించారు. మహిళలు హారతులు పట్టి, ఘన స్వాగతం పలికారు. అలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ జాతర మహోత్సవాలకు కంబాల శ్రీనివాసరావు 10,116 రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మన సాంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలన్నారు. ప్రతి ఆలయాల వద్ద పూజలు, ఉత్సవాలు, అన్నసమారాధన కార్యక్రమాలు ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆలయాల అభివృద్ధికి నిరంతరం విరాళాలు ఇస్తూనే ఉంటానన్నారు. మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. పేదల అభివృద్ధికి ముందు, ముందు అనే కార్యక్రమాలు నిర్వహిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, దోసపాటి సుబ్బారావు, దోసపాటి నాని, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే వేగుళ్ళ పరామర్శ...

**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 7** కపిలేశ్వరపురం మండలం లోని గ్రామాల్లో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. అందులో భాగంగా కపిలేశ్వరపురం మండలం, నల్లూరు గ్రామంలో సలా స్వామి, యార్లగడ్డ అరుణ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, రాయవరం మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి మాధవరావు, కపిలేశ్వరపురం మండల మాజీ అధ్యక్షులు ముత్యాల వెంకట్రావు, రిమ్మలపూడి వేణుగోపాలదొర, కర్రి సత్యనారాయణ రెడ్డి (జంబయ్య), చిర్ల చంద్రారెడ్డి, బాబులు, చిర్ల వాసు, చిర్ల వీర్రాఘవరెడ్డి, చిర్ల వెంకటరెడ్డి (టైగర్), కర్రి సత్తిరెడ్డి, వీరవల్లి మీనాచార్యులు, అనసూరి శ్రీనివాస్, నరాల త్రిమూర్తులు, దేవళ్ళ వెంకట్రావు, వల్లూరి వెంకట్రావు, వాసంశెట్టి శివప్రసాద్, చిరట్ల వేణుగోపాల కృష, తదితరులు ఉన్నారు..

# ఆరుద్ర వేళ.. ఆధ్యాత్మిక కేళ!



**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 7:** మార్గశిర మాసం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని పిఠాపురం పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమాకుక్కుటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పవిత్రమైన రోజున ఆలయ అభిషేక పురోహితులచే ఉమాకుక్కుటేశ్వర స్వామి వారి మూల లింగానికి భక్తులచే సమకూర్చబడిన 121 లీటర్ల ఆవుపాలతో మహాభిషేకాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహా శివుడిని అభిషేకించుకునేందుకు ఏడాదికాలంలో ఈ ఒక్క రోజున అత్యంత ప్రత్యేకమైనదిగా ఆలయ పురోహితులు పేర్కొన్నారు. ఆరుద్రనక్షత్రం మార్గశిర మాసం రోజున మహా శివుడికి పాలతో అభిషేకం చేయడం వల్ల సకల పాపాలు తొలిగి భక్తులకు సకలాభీష్ట సిద్ధులు కలుగుతాయని ప్రతీతి. వేకువ జాము నుండి ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామివారి అభిషేకంలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కాట్నం జగన్మోహన్ శ్రీనివాసు భక్తులకు ఏర్పాట్లను పర్యవేక్షించారు . ఆలయ సిబ్బంది భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపేందుకే

# సీఎం చంద్రబాబు కృషి





**ఏలూరు, డిసెంబర్ 7 (మనసులో మాట)..** దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంద్రధనుస్సు పేరిట ఏడు వరాలను ప్రకటించడం దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో తేటతెల్లం చేస్తుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. దివ్యాంగుల హక్కులు కాపాడటంతో పాటు వారికి తగిన గౌరవం అందించాలన్న ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. ఏలూరు రామచంద్రరావు పేట లోని కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం ఏపీ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం జరిగిన సదస్సులో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ దివ్యాంగులకు సరైన అవకాశాలు కల్పిస్తే వారు అసాధ్యాలను సైతం సుసాధ్యం చేయగలరన్న నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు వారి సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యంతో పాటు మరో ఆరు వరాలను ప్రకటించి దివ్యాంగుల ముఖాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చిరునవ్వులు చిందించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగుల పెన్షన్ మొత్తాన్ని ఆరువేల రూపాయలకు పెంచినట్లు ఆయన గుర్తు చేశారు. ఏలూరులో దివ్యాంగుల భవన్ నిర్మాణానికి తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. దివ్యాంగులకు ఏ అవసరం ఉన్నా తనను నేరుగా కలవవచ్చునని, వారి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే బడేటి చంటి భరోసా ఇచ్చారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ఇంద్రధనుస్సు పేరుతో ఏడు వరాలను ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు దివ్యాంగులు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వలన దివ్యాంగులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ డీఎఎస్సి ఏసి చైర్మన్ జి నారాయణస్వామి, దివ్యాంగుల సంక్షేమ శాఖ మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్,దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రబాబు, జిల్లా అధ్యక్షులు కుందేటి జయరాజు, గౌరవాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఏలూరు కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, సిపిఐ నాయకులు మన్నవ కృష చైతన్య, పల్లెం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప



### వి. కోటలో ఘనంగా శ్రీ కనకదాసు జయంతి మహోత్సవం

# వేలాదిమందితో సాగిన ర్యాలీ

- కలశాలతో ఊరేగింపుగా తరలివచ్చిన మహిళలు
- కనకదాస విగ్రహానికి అభిషేకం,పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అమర్ మరియు మంత్రి సవిత

**పలమనేరు డిసెంబర్ 7 ( మనసులో మాట):** వీ.కోట మండల కేంద్రంలో కురుబ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ కనకదాస జయంతి మహోత్సవ కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలువైపులా నుంచే గాక కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున కురబ కులస్తులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎగువ కూడలి నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు వేలాదిమందితో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా పెద్ద ఎత్తున మహిళలు పాల కలశాలతో ఊరేగింపుగా తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి తో పాటు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవిత, కర్ణాటక మాజీ మంత్రి వర్తుర్ ప్రకాష్ తదితరులు హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. తదనంతరం కనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేపట్టడంతో పాటు అభిషేకాన్ని నిర్వహించారు. ర్యాలీ అనంతరం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని ప్రశంగించారు.

**ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ప్రసంగం**

కురబలు నమ్మకానికి ప్రతీకని తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి పార్టీ మనుగడకు ఎంతగానో కురబలు దోహదపడుతున్నారని కొనియాడారు...కురబల సంక్షేమాన్ని గుర్తించి



నియోజకవర్గంలో రాష్ట్రస్థాయి కురబ సంక్షేమ డైరెక్టర్ పదవిని కేటాయించి వారి ఉన్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కనకదాసు అందరికీ ఆదర్శప్రాయులుని..కనకదాస్ జయంతిని అధికారికంగా చేపట్టింది చంద్రబాబేనన్నారు... భవిష్యత్ తరాలు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు...ఆర్థిక, రాజకీయ, సామాజికపరంగా కురబలు ముందుకు రావాలని కోరారు... బలహీనవర్గాలందరూ కలసికట్టుగా ఉండాలి.. కులాల వల్ల విభజింపబడి బలహీన పడొద్దని హితవు పలికారు...మన సంస్కృతి, సాంప్రదాయాలను పెద్దల ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలునిచ్చారు...మంత్రి సవిత ప్రసంగం కురబల అభివృద్ధిపై చంద్రన్న దృష్టి

రాష్ట్రంలోని కురబల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించారని రాష్ట్ర మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో తన తండ్రి కాలం నుండి నేటి వరకు దాదాపు 14 మంత్రి పదవులను తెలుగుదేశం ప్రభుత్వం కురబలకు అందించడం గర్వకారణం అన్నారు. అదే స్ఫూర్తితో ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కురుబల సంక్షేమానికి అనేక విధాల సహకరిస్తున్నారని కొనియాడారు. ప్రతి ఒక్క కురబ విద్య, రాజకీయ, ఆర్థిక రంగాల్లో మెరుగైన స్థానాలకు చేరు కోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు కెళ్తోందన్నారు. అంది వచ్చే ప్రతి అవకాశాన్ని కురబలు సద్వినియోగం చేసుకూని అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రివర్యులు వర్తూరి ప్రకాష్ కురబల ఐక్యతను వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. అనంతరం కురబలు తమ సాంప్రదాయ పద్ధతిలో తలపై టెంకాయలు కొట్టే కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. మొట్టమొదటిసారి వి కోటకు విచ్చేసిన మంత్రివర్యులను కురబలు , స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ,రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు రంగనాథ్, సుబ్రహ్మణ్యం గౌడు, గజేంద్ర, కురబ సంఘ కోలారు జిల్లా అధ్యక్షులు మునెప్ప, మండల అధ్యక్షులు ఎంసీ క్రిష్ణప్ప, ప్రధాన కార్యదర్శి అమర్ గౌడ్ తోపాటు స్థానిక నేతలు రామచంద్ర నాయుడు, రాంబాబు, ఈశ్వర్ గౌడ్, ధీరజ్, శబరిష్, నాగభూషణంతో పాటు జనసేన నాయకులు దిలీప్ కుమార్, బీజేపీ నాయకులు విజయ్, కూటమి నేతలు పాల్గొన్నారు.




### ఉచిత నేత్ర చికిత్స శిబిరానికి

# విశేష స్పందన

పలమనేరు డిసెంబర్ 7 (మనసులో మాట ) : ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రిక్రియేషన్ క్లబ్ ఆవరణంలో ఆదివారం చెన్నై శంకర్ నేత్రాలయ వారి సహకారంతో ఉచిత నేత్ర చికిత్స శిబిరానికి విశేష స్పందన లభించింది.వివిధ ప్రాంతాలకు చెందినమహిళలు పురుషులు 45 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో కంటి ఆపరేషన్ల కొరకు 25 మందిని ఎంపిక చేసినట్లు డాక్టర్ తెలిపారు. వీరిని సోమవారం సాయంకాలం ప్రత్యేక బస్సులోచెన్నై శంకర్ నేత్రాలయం తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించితిరిగి వారి స్వస్థలాలకు పంపడం జరుగుతుందన్నారు.ఆపరేషన్ కు ఎంపికైన వారు ఆధార్ కార్డు జిరాక్స్ తట్టా దుప్పటి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రెసిడెంట్ ప్రభ, సెక్రటరీ రామచంద్ర రెడ్డి, టి.కె షణ్ముగం, బాలాజీ, చిదంబరం బాబు,గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

### డీకే బద్రీనారాయణ మృతికి

# ఎమ్మెల్యే అమర్ సంతాపం



పలమనేరు డిసెంబర్ 7 ( మనసులో మాట):చిత్తూరు జిల్లాకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త , డీకే. బద్రీ నారాయణ మృతి పట్ల పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి సంతాపాన్ని తెలియజేశారు. చిత్తూరు మాజీ ఎంపీ డీకే ఆడికేశవులు నాయుడు గారి సోదరుడైన డీకే. బద్రీ నారాయణ శుక్రవారం ఆకస్మిక మృతి చెందడంతో చిత్తూరులోని వారి స్వగహానికి చేరుకొని ఆయనకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. పారిశ్రామిక వేత్తకు నివాళులు అర్పించారు రాజకీయ రంగాలలో ఆయన చేసిన అలుపెరుగని సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సంతాప కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు చిత్తూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వసంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పెన్షనర్ల ఆర్థిక ఆరోగ్య సమస్యలపై

# ప్రభుత్వం వెంటనే స్పందించాలి

పలమనేరు డిసెంబర్ 7 ( మనసులో మాట) : స్థానిక పెన్షనర్ల సంఘ కార్యాలయం నందు ఆదివారం పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రత్నారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీలు గురించి చర్చించారు.17-12-2025న జరగబోయే జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా మన సంఘంలో 80 సంవత్సరాలు నిండిన సీనియర్ సభ్యులు ముగ్గురు పేర్లను సూచించారు. వారిని సన్మానించాలని తెలిపారు. జనవరి,ఫిబ్రవరి, నెలలో సభ్యుల లైఫ్ సర్టిఫికెట్లు గురించి తెలియజేశారు. సంఘం వాట్సాప్ గ్రూప్ లో



ఉండే సభ్యులకు స్పందించాలన్నారు. కొత్తగా చేరిన సభ్యులు చంద్రశేఖర్ కు ఆహ్వానం పలికారు. కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ....70,75 సంవత్సరాలు పూర్తి అయిన సభ్యులు అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ ప్రభుత్వం స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పెన్షనర్లకు అన్ని రకాల వ్యాధులకు నగదు రహిత వైద్యం చేయాలన్నారు. రియంబర్స్మెంట్ విధానంలో బిల్లులు అందేలోపు సభ్యులు చనిపోవడం వారసులు లేకపోవడం వల్ల తీవ్ర నష్టం వాటి ఎళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ దవనముని, దొరస్వామి, ఉన్మడి, గోవింద రాజులు, సూర్యనారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, పాండురంగయ్య, శ్యామ్ రాజ్, రాజన్న, నాగప్ప, మాసలమని, రాజారెడ్డి, రామచంద్రయ్య, వెంకటరమణ, శేఖర్, బాబు సాహెబ్, రషీద్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

### పరకామణి నిందితుడిని

# హత్య చేయిస్తారేమో

- బుద్దా వెంకన్న సంచలన వ్యాఖ్యలు
- పరకామణి నిందితుడు రవికుమార్‌ను జగన్ వెనకేసుకొస్తున్నరాని వ్యాఖ్య
- నిజాలు బయటపడతాయని రవికుమార్‌ను హత్య చేస్తారేమోనని అనుమానం
- చంద్రబాబు కుటుంబంపై జగన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన వెంకన్న

**విజయవాడ డిసెంబర్ 7 ( మనసులో మాట):** తిరుమల పరకామణి కేసు వ్యవహారంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారన్న అభియోగాలు ఎదుర్కొంటున్న జగన్‌కు పరకామణి దొంగతనం ఒక చిన్న తప్పేమోనని ఆయన ఎద్దేవా చేశారు. నిందితుడు రవికుమార్ స్వయంగా తాను పెద్ద తప్పు చేశానని ఒప్పుకున్నా, జగన్ మాత్రం అతడిని వెనకేసుకు రావడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

"రవికుమార్‌ను జగన్ ఎందుకు కాపాడుతున్నాడు? గతంలో ఆయన తిరుమలకు వెళ్లింది భక్తితో కాదు, రవికుమార్ వివాదాన్ని అడ్డం పెట్టుకుని దోచుకోవడానికే" అని బుద్దా వెంకన్న ఆరోపించారు. ఈ వ్యవహారంలో తాడేపల్లి ప్యాలెస్‌లో సెటిల్‌మెంట్ జరిగిందని, ఇప్పుడు తన విషయం బయటకు వస్తుందనే భయంతో రవికుమార్‌ను హత్య చేయిస్తారేమోనన్న అనుమానాలు కూడా ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. రవికుమార్ నుంచి ఎవరెవరు ఎంత ఆస్తులు రాయించుకున్నారో తేలాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులపై జగన్ చేస్తున్న విమర్శలపైనా బుద్దా వెంకన్న మండిపడ్డారు. "మీ భార్య భారతి గారిలా, భువనేశ్వరి గారు రాజకీయాల్లో లేరు. మీ కుటుంబంలా వారు అక్రమంగా దోచుకోలేదు" అని అన్నారు. బాబాయ్‌ని చంపిన వారిని పక్కన పెట్టుకుని, ఆస్తి కోసం తల్లిని, చెల్లిని బయటకు గెంటేసిన చరిత్ర జగన్‌దని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

పరకామణి కేసుకు సంబంధించి పూర్తిస్థాయి విచారణ జరుగుతోందని, తాడేపల్లి ప్యాలెస్‌తో ఉన్న లింకులు త్వరలోనే బయటపడతాయని హెచ్చరించారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన జగన్, ప్రజలకు మోకాళ్లపై కూర్చుని క్షమాపణ చెప్పాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు.

# 800 అడుగుల లోయలో పడిన కారు

- మహారాష్ట్రలోని నాసిక్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
- ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి
- దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి

**మహారాష్ట్ర :** మహారాష్ట్రలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. నాసిక్ జిల్లాలోని ప్రసిద్ధ సప్తశృంగి మాత ఆలయానికి వెళుతుండగా వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి 800 అడుగుల లోతైన లోయలో పడిపోయింది. ఈ విషాద ఘటన ఆదివారం చోటుచేసుకుంది.

పటేల్ కుటుంబ సభ్యులు ఆలయ దర్శనానికి కారులో బయల్దేరారు.



భవారీ జలపాతం సమీపంలోని ఘాట్ రోడ్డులో ఓ వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ మార్గంలో రహదారి చాలా ఇరుకుగా, ప్రమాదకరమైన మలుపులతో ఉంటుంది. అదుపుతప్పిన కారు రోడ్డు అంచు నుంచి లోయలోకి దూసుకెళ్లడంతో అందులో ఉన్నవారంతా అక్కడికక్కడే మృతి చెందారు.

మృతులను కీర్తి పటేల్ (50), రసిలా పటేల్ (50), విఠల్ పటేల్ (65), లతా పటేల్ (60), పచన్ పటేల్ (60), మణిబెన్ పటేల్ (60)గా పోలీసులు గుర్తించారు. వీరంతా దగ్గరి బంధువులు. ఈ దుర్ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అయితే, లోయ చాలా లోతుగా ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. మరోవైపు, రహదారి నిర్వహణ లోపం, భద్రతా చర్యలు లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు

### మేలు మాయి గ్రామంలో

# ప్రత్యేక శిబిరం




పలమనేరు డిసెంబర్ 7 (మనసులో మాట) :గంగవరం మండలంలోని మేలు మాయి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం మదర్ తెరిసా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న ప్రజలకు సైబర్ సెక్యూరిటీ గురించి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోర్యాలీ నిర్వహించారు. పరిసర ప్రాంతాలలో ఖాళీ ఉన్న ప్రదేశాలను చూసుకొని విద్యార్థిని విద్యార్థులచే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దేవేందర్ రెడ్డి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ను స్మరించుకోవడం అంటే

# కుల నిర్మూలన కోసం కృషి చేయడమే

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

**వినుకొండ డిసెంబర్ 7 (మనసులో మాట) :** బొల్లాపల్లి పట్టణ ఎంపిడిఓ కార్యాలయంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. కోట నాయక్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్ఐ సమీర్ బాషా మాట్లాడుతూ పేదలకు ఓటు హక్కు కల్పించిన మహా నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దే నన్నారు. ఎంపీడీవో పి మాధవి మాట్లాడుతూ ఉద్యోగ వ్యవస్థలో ప్రాతినిత్యం కల్పించి, అందరికీ సమానమైన హోదా కల్పించినది



అంబేద్కర్ అన్నారు. ఏపీగిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్,పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ కూల్చారని, కుల నిర్మూలన కోసం, అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటము చేయడమే కాకుండా పేద, ప్రజలకు, ఆర్థిక, రాజకీయ రిజర్వేషన్లు సాధించి సమాజంలో గౌరవ ప్రదమైన స్థానం కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ను స్మరించుకోవడం అంటే ఆయన చూపిన మార్గంలో కుల నిర్మూలన కోసం కృషి చేయడమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారి రామకోటయ్య, బి.రాంబాబు నాయక్, బి సునీల్ ,జి. సునీల్ ఎం అంజి నాయక్,రవి నాయక్, రామకృష్ణ నాయక్, వి. బర్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.